
మనం ఉత్తరాంధ్ర

మంగళవారం | 2 | జనవరి | 2018 | పేజీలు :12



రోడ్డు ప్రమాదాల్లో నలుగురు మృతి

‘జన్మభూమి’ సేవలో..!



జన్మభూమి - మా ఊరు

- నేటి నుంచి 11 వరకు పండుగలా కార్యక్రమం
- సన్నద్ధమైన అధికారగణం
- 4న సీఎం రాక
- పింఛన్లు, రేషన్ కార్డులు సిద్ధం
- ఆరు మున్సిపాలిటీలు, 1104 పంచాయతీల్లో గ్రామసభలు
- ముగ్గురు ప్రత్యేకాధికారుల నియామకం
- ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్న కలెక్టర్ ధనంజయరెడ్డి

ప్రజల చెంతకు పాలనకు వేళయింది. అందుకు అధికారగణం సన్నద్ధమైంది.మంగళవారం నుంచి ‘జన్మభూమి-మావూరు’ గ్రామసభలు ప్రారంభం కానుండడంతో అందుకు తగ్గట్టుగా అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రజల సమస్యలు నేరుగా విని.. వెంటనే పరిష్కరించడం..గత జన్మభూమిలో వచ్చిన వినతుల పరిష్కారంపై సమీక్షించడం వంటి పనులు చకచకా పూర్తి కానున్నాయి

(మనం న్యూస్‌బ్యూరో, శ్రీకాకుళం)

ఆహ్లాదకరంగా న్యూ ఇయర్ వేడుకలు


- ప్రజాప్రతినిధుల ఇంట నూతనోత్తేజం
- జిల్లా అధికారులకు వెల్లువెత్తున ఆత్మీయత

6లో..



అభివృద్ధి కన్నా.. ఆదాయం పైనేదృష్టి

- విమర్శలపాలవుతున్న టూరిజంశాఖాధికారులు
- విశాఖ ఉత్సవ్‌లో కూడ అధికారుల కాసులకక్కుర్తి



విశాఖపట్నం,మనంన్యూస్ : విశాఖ మహనగరాన్ని, దాని పరిసరాప్రాంతాల్ని పర్యాటక పరంగా అభివృద్ధిచేయాలని ఒకవైపు ప్రభుత్వం ముందుకు వెళుతుంటే. .మరోవైపు మార్గనిర్దేసంచేయాల్సిన పర్యాటకశాఖా ధికారులు ప్రతి కార్యక్రమంలో తమకెంత అన్న రీతిలో వ్యవహరిండచంతో విమర్శల పాలవు తున్నారు. ఇటీవలకాలంలో ఏశాఖపై కూడ ఇన్ని ఆరోపణలురాలేదు. బాద్యతకలిగిన పదవిలో వుండే వారు ఏప్యాకేజిలో తమకెంత లాభం... కేటాయించిన నిధుల్లో తమకు ఎంత కమీషన్ అన్ని రీతిలో వ్యవహరిస్తున్నారు. విశాఖలో పరిసరా ప్రాంతాల్లో ఎన్నో టూరిజంకేంద్రాలు.. **మిగతా 2వ పేజీలో**

అభివృద్ధి కన్నా.. ఆదాయం పైనేదృష్టి

(మొదటి పేజీ తరువాయి) వున్నాయి. వాటిపై ఏనాడు దృష్టిపెట్టని అధికారులు...నూతనంగా మరిన్ని ప్రాంతాల్ని గుర్తించి వాటిని అభివృద్ధిచేస్తామన్నారు. ఇదిలా వుంటే విశాఖ ఉత్సవ్‌లో ఈశాఖ అధికారులు వ్యవహరించిన తీరు ప్రభుత్వంలోని పెద్దల్ని కూడ విస్మయానికి గురిచేసింది.కొంత మంది ఉద్యోగులు తమ బీనామిలతో విశాఖ ఉత్సవ్‌లోవ్యాపారాలు నిర్వహించారు. దీనికి సంబంధించిన సమాచారం ప్రభుత్వం వద్ద వుంది. ఉన్నతాధికారికి ఈవిషయం తెలిసిన పట్టించుకున్నపాపాన పోలేదు. బాధ్యతగా వ్యవహరించాల్సిన టూరిజంశాఖాధికారుల తీరువలనే విశాఖ ఉత్సవ్ అబాసుపాలయిందనే వాదన కూడ వుంది. అవినీతిలో ఈశాఖలో మిగిలినశాఖల్ని మించిపోతుందనే ఆరోపణ కూడ వుంది.స్మార్ట్‌సిటీగా రూపుదాల్చిన విశాఖలో అవినీతిఅధికారులు తీరువలనే పర్యాటక పరంగా విశాఖ ఎక్కడవేసిన గొంగళి అక్కడే అన్నట్లుగా వుంది.ఇకనైనా ప్రభుత్వం మేల్కొని ఈశాఖను ప్రక్షాళనచేయాలని లేకపోతే ప్రభుత్వం ఏ ఉత్సవం నిర్వహించిన విజయవంతంకాదని కొందరి అభిప్రాయం.

నూతన వేడుకల్లో విషాదం..

ఒకరి మృతి..మరోకరికి తీవ్ర గాయాలు..

అక్కిరెడ్డిపాలెంః మనం న్యూస్ : నూతన సంవత్సర వేడుకలు స్మృతిమించి ఒకరి ప్రాణాలు పోవడానికి కారణంతో పాటుగా మరోకరికి తీవ్రగాయాలకు దారితీసిన సంఘటనతో కెజిహెచ్‌కు తరలించాల్సిన పరిస్థితులు ఉత్పన్నమైయ్యాయి. గాజువాక పోలీసులు అందించిన వివరాలు ఇలా ఉన్నాయి. గాజువాక అక్కిరెడ్డిపాలెంకు చెందిన ఎస్‌కె కుమార్, ఎస్‌కె రహీం, వైరాజకుమార్, రోహిత్, ప్రసాద్ అనే ఐదుగురు యువకులు ఆదివారం రాత్రి సుమారు 1.30 గంటల ప్రాంతంలో నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా అక్కిరెడ్డి పాలెం రామాలయం వద్ద పూటుగా మద్యం సేవించి దాని మత్తులు ఉన్న ఐదుగురు యువకులు గొడవ పడ్డారు. గొడవ కాస్తా స్మృతిమించడంతో మద్యం బాటిళ్ళతో ఒకరిపై ఒకరు దాడులు చేసుకోగా ఎస్ కె కుమార్, రహీం లకు తీవ్ర గాయాలు కాబడ్డాయి. ఇంతలో జరుగుతున్న గొడవను గమనించిన స్ధానికులు పోలీసులకు సమాచారం అందించారు. అప్పటికే ఎస్‌కె కుమార్ రక్తపుమడులో అపస్మారక స్ధితిలో పడిఉన్నాడు. ప్రక్కనే రహీం కూడా తీవ్ర గాయాలు కావడంతో వీరిద్దరినీ ఆసుపత్రికి తరలించే ప్రయత్నాలు చేయగా ఎస్‌కె కుమార్ మృతి చెందాడు. ఈ మద్య కాలంలో ఈ ఐదుగురూ తరచూ గొడవలు పడుతూ ఉండేవారని పోలీసులకు మరో ఇద్దరు సమాచారం ఇచ్చినట్లు పోలీసులు తెలిపారు. మరణించిన వ్యక్తి కుమార్‌పై పలు ప్రాంతాల్లో ఉన్న పోలీస్‌స్టేషన్‌లలో కేసులు ఉన్నట్లు సమాచారం. తరచూ బార్లలో మద్యం సేవించి గొడవలు పడుతూ ఉండేవాడని తెలియ వచ్చింది. జరిగిన సంఘటనపై కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

నూతన సంవత్సర వేడుకలు

పెదగంట్యాడః మనం న్యూస్ : ప్రజాపిత బ్రహ్మకుమారీస్ ఈశ్వరీయ విశ్వ విద్యాలయం కొత్త గాజువాక శాఖ ఆధ్వర్యంలో నూతన ఆంగ్ల సంవత్సర వేడుకలను ఘనగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గాజువాక వర్తకసంఘం అధ్యక్షులు తిప్పల చిన అప్పారావు ముఖ్య అతిధిగా పాల్గొని ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాలను ప్రారంభించారు. నూతన సంవత్సరంలో ప్రజలు కొత్త ప్రణాళికలను రచించి వారి జీవన శైలిని మార్చుకొంటూ ఉన్నత స్దానానికి చేరుకోవాలని ఆయన తెలిపారు. బ్రహ్మకుమారీస్ సంస్ద చేపడుతున్న ఆధ్యాత్మిక కార్యక్రమాలు ప్రజలకు మంచి జీవితాన్నా అందిస్తున్నాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్రహ్మకుమారీస్ కొత్త గాజువాక శాఖ ఇంచార్జ్ బికె మణి, బికె భవానీ, బికె పెరుమాళ్ళు, సింధు, సంస్ద సభ్యులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదాల్లో నలుగురు మృతి

చీపురుపల్లి/గుర్ల, మనం న్యూస్: న్యూ ఇ యర్‌కి కొద్ది గంటల ముందు విజయనగరం– పాలకొండ రహదారిలో గల చీపురుపల్లి, గుర్ల మండలాల్లో ఆదివారం రాత్రి జరిగిన రెండు వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో నలుగురు యువకులు మృతి చెందారు. తొలుత గుర్ల మండల కేంద్రం పోలీస్ స్టేషన్ సమీపంలో గుజ్జంగి వలసకు చెందిన ఇద్దరు యువకులు ద్విచక్రవాహనంపై వెళ్తుండగా పాలకొండ నుంచి విజయనగరం వైపు వస్తున్న ఆర్టీసీ ఎక్స్‌ప్రెస్ వారిని బలంగా ఢీకొట్టింది. దీంతో ఆ ఇద్దరు యువకులు అక్కడిక్కడే మృతి చెందారు. ఈ ఘటన జరిగిన రెండు గంటల తర్వాత అంటే ఆదివారం రాత్రి 9గంటల సమయంలో అదే రహదారిలోని చీపురుపల్లి మండలంలోని నాగం పేట గ్రామ సమీపంలో ద్విచక్ర వాహనాన్ని ఆటో ఢీకొన్న ప్రమాదంలో మరో ఇద్దరు యువకులు మృత్యువాత పడ్డారు. మెట్టపల్లి నుంచి చీపురుపల్లి వెళ్తుండగా ఈ దుర్ఘటన జరిగింది. ఈ ఘటనలో చీపురుపల్లి ప్రైవేటు కాలేజీలో డిగ్రీ మొదటి సంవత్సరం చదువుతున్న ఎలకల వెంకటేష్(19), ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న ఎలకల ఈశ్వరరావు (18) అక్కడిక్కక్కడే మృతి చెందారు. దీంతో ఈ నలుగురు మృతుల కుటుంబాల్లో కొత్త సంవత్సరం నాడు విషాద ఛాయలు అలుముకున్నాయి. మరణించిన వారంతా యువకులే కావడంతో వారి కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు.

జన్మభూమి' సేవలో..!

(మనం న్యూస్‌బ్యూరో, శ్రీకాకుళం) : ప్రజల చెంతకు పాలనకు వేళయింది. అందుకు అధికారగణం సన్నద్ధమైంది.మంగళవారం నుంచి 'జన్మభూమి–మావూరు' గ్రామసభలు ప్రారంభం కానుండడంతో అందుకు తగ్గట్టుగా అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రజల సమస్యలు నేరుగా విని.. వెంటనే పరిష్కరించడం..గత జన్మభూమిలో వచ్చిన వినతుల పరిష్కారంపై సమీక్షించడం వంటి పనులు చకచకా పూర్తి కానున్నాయి. ఈ సారి జన్మభూమిలో ఒక్కో రోజు ఒక్కో అంశానికి ప్రాధాన్యమివ్వనున్నారు. ఈ కార్యక్రమాన్ని సఫలం చేసేందుకు ఇప్పటికే అధికారులను నియమించారు. అన్ని మండలాలకు ప్రత్యేకాధికారులను నియమించారు. ఇక ఎప్పటికప్పుడు కలెక్టర్ ధనంజయరెడ్డి, జేసీ కేవీఎన్ చక్రధరబాబు సమీక్షిస్తారు. రోజు ముందు నిర్ణయించిన షెడ్యూల్ ప్రకారం కార్యక్రమాల్లో పాల్గొంటారు.

ముగ్గురు ఐఏఎస్ స్థాయి అధికారుల నియామకం

జిల్లాలోని మూడు డివిజన్లకు ముగ్గురు ఐఏఎస్ అధికారులను ప్రభుత్వం నియమించింది. వీరు ఆయా డివిజన్లలోని కార్యక్రమాలను పూర్తిస్థాయిలో పర్యవేక్షించి, ఎప్పటికప్పుడు ప్రభుత్వానికి నివేదికలు అందజేస్తారు. అలాగే సమస్యల పరిష్కారానికి కృషి చేస్తారు. శ్రీకాకుళం డివిజన్‌కు బి.శ్రీధర్, పాలకొండ డివిజన్‌కు పి.బసంత్‌కుమార్, టెక్కలి డివిజన్‌కు పీఏ శోభ నియమితులయ్యారు.

గ్రామీణ క్రీడలకు ప్రాధాన్యం

ఈ సారి జన్మభూమి కార్యక్రమాల్లో అంతరించిపోతున్న గ్రామీణ క్రీడలకు పెద్దపీట వేయాలని నిర్ణయించారు. అందులో భాగంగా గ్రామ సభలతో పాటు కబడ్డీ, ఖోఖో, తొక్కుడు బిళ్ల, గోలీలు వంటి క్రీడలతో పాటు రంగవల్లికల పోటీలు నిర్వహించనున్నారు.

4న సీఎం రాక

ఇక 'జన్మభూమి–మావూరు' గ్రామసభల్లో పాల్గొనేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఈనెల 4వ తేదీన జిల్లాకు వస్తున్నారు. వాస్తవానికి సీఎం గతంలో చాలాసార్లు వచ్చినా..జిల్లాలోని మూడు నియోజకవర్గాల్లో అడుగుపెట్టలేదు. టెక్కలి, పాతపట్నం, ఇచ్ఛాపురం నియోజకవర్గాల్లో ఏదో ఒక నియోజకవర్గానికి వస్తారని ముందుగా అనుకున్నా..ఆ అదృష్టం కాస్త ఇచ్ఛాపురం నియోజకవర్గానికి దక్కింది. ఇక ఇటీవల జరిగిన రాజకీయ పరిణామాలు, కొత్త నేతల చేరికతో కాస్త జోష్‌తో ఉన్న ఆ నియోజకవర్గంలో అయితే..మరింత మేలు చేకూరుతుందన్న అభిప్రాయంతో ఈ నిర్ణయం తీసుకున్నారు.

విజయవంతం చేయాలని సీఎం ఆదేశం

'జన్మభూమి' కార్యక్రమాన్ని పండుగలా చేయాలని, సంక్రాంతికి ముందే గ్రామాల్లో పండుగ వాతావరణం కనిపించాలని సీఎం చంద్రబాబునాయుడు అధికారులను ఆదేశించారు. అధికారులు పూర్తిస్థాయి సన్నద్ధతతో విజయవంతం చేయాలన్నారు. ఎక్కడా ఎటువంటి అపశ్రుతులకు ఆస్కారం ఇవ్వొద్దని సూచించారు. అలాగే..సమస్యల పరిష్కారానికి పెద్దపీట వేయాలన్నారు.

గాజువాకలో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు



గాజువాకః మనం న్యూస్ : నూతన ఆంగ్ల సంవత్సర 2018 వేడుకలు గాజువాకలో ఘనంగా నిర్వహించారు. ప్రదానంగా చింతపూడి యువసేన గాజువాక ఆధ్వర్యంలో స్ధానిక మొట్టమొదటి శాసన సభ్యులు, ఫార్మర్ ఎమ్మెల్యే చింతలపూడి వెంకట్రామయ్యకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపేందుకు గాజువాక ప్రజలు బారులు తీరారు. చింతలపూడి వెంకట్రామయ్య నివాసం వద్ద సోమవారం ఉదయం నుండి పండుగ వాతావరణం అలుముకుంది. ఈ సందర్భంగా చింతలపూడి మాట్లాడుతూ గాజువాక ప్రజలు 2018 నూతన ఆంగ్ల సంవత్సరంలో సుఖ శాంతులతో తులతూగాలని కోరుకొంటున్నాట్లు ఆయన తెలిపారు. 2018 సంవత్సరం చివరినాటికి రాష్ట్రంలోనే కాకుండా విశాఖ జిల్లా, గాజువాక ప్రాంతంలో మంచి వాతావరణం ఉంటుందని తెలిపారు. గాజువాక జర్నలిస్టులకు 2018 సంవత్సరం చివర నాటికి నిలవడానికి నీడను ఏర్పాటు చేయనున్నట్లు ఆయన తెలిపారు. ప్రజలకు, ప్రభుత్వాలకు జర్నలిస్టులే వారదులని, వారి కష్టాలను తీర్చాల్సిన బాధ్యతలు ప్రతీ ఒక్కరిపై ఉంటుందని ఆయన తెలిపారు. సమాజంలో జర్నలిస్టుల పాత్ర ఎంతో కీలకంగా ఉంటుందని తెలిపారు. తనకు శుభాకాంక్షలు తెలిపేందుకు గాజువాకలో ఉన్న 15 వార్డులనుండి వచ్చిన వివిధ రాజకీయ పార్టీల నేతలు, ప్రజలకు ధన్యావాదాలు తెలియ జేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్‌నాయుడు,త్రినాద్, దొడ్డపురెడ్డి మంగరాజు, వేలాదిగా విచ్చసిన ప్రజలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జన్మభూమి కార్యక్రమంలో బి.జే.పి నాయుకులు పాల్గొనాలి

(పొందూరు,మనం న్యూస్) 2 వ తేది నుంచి జరిగే జన్మభూమి కార్యక్రమములో పాల్గొనాలని పొందూరు మండల బిజెపి అధ్యక్షులు గురుగుబెల్లి తేనేశ్వరరావు కోరారు.పేదల ప్రజలకు ప్రధాని మంత్రి ప్రవేశపెట్టిన పదకాలు తెలియజేసి అర్హులైన వారికి పెన్షన్లు అందజేయడం జరుగుతుందన్నారు. అంతేకాకుండా కేంద్రం ద్వారా అందిస్తున్న వివిధ సంక్షేమ, అభివృద్ధి పథకాలపై ప్రజలకు వివరించి వాటిని అధికారుల దృష్టికి తీసుకొచ్చి సంక్షేమ పథకాలను అర్హులైన పేదవారికి అందజేసేలా బీజేపీనాయకులు జన్మభూమిలో కృషిచేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు బలివాడ సత్యన్నారాయణ, జై బండారు ప్రతాప్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

బి.జె.పి మండల ప్రధాన కార్యదర్శిగా ఎన్నిక

పొందూరు,మనం న్యూస్: బి.జె.పి మండల పార్టీ కార్యదర్శిగా మహిళాకోట నుంచి పైడి సుమలతను , పార్టీ కార్యదర్శిగా పొట్నూరు శ్రీనివాసరావుని మలో కార్యదర్శిగా ననపల.నారాయణామూర్తిని ,ఉపాధ్యక్షులు గా కొల మొఖలింగంని జాయింట్ సెక్రటరిగా కొట పాత్రుని శ్రీరామూర్తిని కోసాధికారి గాకాలెవు. వెంకటరమణలను నియమించినట్లు మండల బి.జె.పి అధ్యక్షులు గురుగుబెల్లి. ఈ కార్యక్రమంలో బలవాడ. సత్యనారాయణ, స్వచ్ఛభారత్ జిల్లాలో కవ్వినర్ బండారు జైప్రతాప్ కుమార్ తరితరులు పాల్గొన్నారు.

నేటినుండి జన్మభూమి– మా ఊరు

(జలుమురు మనం ప్రతినిధి) మండలంలోని 40 పంచాయతీల పరిధిలో నేటి నుండి 11వ తేదీ వరకు జన్మభూమి– మాఊరు కార్యక్రమం జరగనుంది. మండలంలోని అధికారులను రెండు టీమ్లుగా జన్మభూమి కార్యక్రమం నిర్వహి చనున్నారు. ఒక టీమ్ కు ఎంపీడీవో 2వ టీమ్కు తాసిల్దార్ నేత త్వం వహిస్తారు. నేడు ఉదయం 9గంటలకు జోణంకి, లింగాలవలస పంచాయతీలలోను మధ్యాహ్నం 11గంటలకు చల్లవానిపేట, రాణ లోను 3 తేదీ ఉదయం 9 గంటలకు వెంకటాపురం, దరివాడ, 11 గంటలకు సుబ్రమణ్యపురం, తలతరియ 4వ తేదీ 8 గంటలకు బొడ్డపాడు, మాకివలస 9.30 గంటలకు కరకవలస, అంధవరం, 11గంటలకు శ్రీముఖలింగం, పర్లాం, 5వ తేదీన 9 గంటలకు గొటివాడ, సురవరం 11 గంటలకు సైరిగాం, తిమడాం 6వ తేదీన 9 గంటలకు రామయ్యవలస,నగరికటకం 11 గంటలకు కూర్మనాథపురం, మర్రివలస పంచాయతీలలో జన్మభూమి నిర్వహిస్తామన్నారు. 7 వ తేదీన ఉదయం 9గంటలకు కొండపోలవలస, యలమంచిలి పంచాయతీలలోను 11 గంటలకు హస్సేనపురం,చిన్నదూగాం పంచాయితీలలో 8వ తేదీ ఉదయం 9 గంటలకు రావిపాడు, కొమనాపల్లి 11 గంటలకు పెద్దదూగాం, 9 వ తేదీన ఉదయం 9గంటలకు అక్కురాడ, అల్లాడపేట 11 గంటలకు చెన్నయివలస, అల్లాడ 10 వ తేదీన ఉదయం 9 గంటలకు గుగ్గిలి,బసివాడ 11 గంటలకు కరవంజ, టెక్కలిపాడు పంచాయతీలలో 11 వ తేదీ 9 గంటలకు జలుమూరు, పాగోడు పంచాయితీలలో నిర్వహించనున్నారు.

ఉద్యోగ సంఘాల ఆధ్వర్యంలో నిర్వాసితులకు దుప్పట్ల పంపిణీ



నిర్వాసితులకు దుప్పట్లు పంపిణీ చేసిన దృశ్యం

మనంన్యూస్,ఎల్ఎన్‌పేట : వంశధార నిర్వాసితులైన తులగాం,పాడలి,దుగ్గుపురం తధితర గ్రామాల నిర్వాసితులకు జిల్లా ఉద్యోగ సంఘాలు అండగా నిలిచి తమ వంతుగా 12లక్షల రూ॥ల తో దుప్పట్లు,ఇతర వస్త్రాలను కొనుగోలు చేసి నిర్వాసితులకు అందజేస్తున్నారు. శ్యామలాపురం వద్ద ఉన్న పాడలి,తులగాం తధితర నిర్వాసితులకు ప్రత్యేకాధికారి రాజారావు,తహశీల్దార్ వెంకటరావు చేతుల మీదుగా దుప్పట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో డిటి నారాయణమూర్తి,ఆర్ఐ గోవిందరావు,సర్వేయర్ గవరయ్య తధిరులు ఉన్నారు.

జీఎస్టీపై వ్యాపారులకు అవగాహన

విశాఖపట్నం,మనంన్యూస్: కేంద్రప్రభుత్వం దేశవ్యాప్తంగా అమలుచేస్తోన్న జీఎస్టీ విధానంపై ఇప్పుడిప్పుడేవ్యాపారుల్లో అవగాహన ఏర్పడుతుంది.వాణిజ్యపన్నులశాఖాధికారులు దీనిపై వ్యాపారులసందేహాల్ని ఎప్పటికప్పుడు నివృత్తిచేస్తున్నారు. విశాఖలోని కురుపాం మార్కెట్ సర్కిల్ సిటివో బాస్కరవల్లిసమర్ధఅధికారిగా వాణిజ్యపన్నులశాఖలో గుర్తింపుపొందారు.జీఎస్టీతో అన్ని వర్గాలకు ప్రయోజనం కలుగుతుందని అమె అన్నారు. ప్రారంభంలో ఈ విధానం వలన వర్తకుల్లో కొంత గందరగోళం నెలకొందనిఇప్పుడిప్పుడే వ్యాపారులు ఈవిధానానికి అలవాటుపడుతున్నారన్నారు. జీఎస్టీ వలనకలిగే ప్రయోజనాలు వివరిండచంతోపాటు, పన్ను చెల్లింపుదారులనుండి వస్తోన్నసందేహాల్ని నివృత్తిచేస్తున్నామన్నారు.కురుపాం మార్కెట్ సర్కిల్ పరిధిలో ఎక్కువమందిబంగారు వ్యాపారుల వున్నారు. వీరికి జీఎస్టీతో చాలప్రయోజనం వుందని అంటున్నారు.జీఎస్టీ దరఖాస్తును సబ్మిట్ చేయడంలో కొన్ని ఇబ్బందులు వున్న ఇప్పుడిప్పుడేఅవి తొలగిపోతున్నాయి. ఎవరికైనా ఏసందేహం వున్న తమను నేరుగా సంప్రదించాలనిఆమె విజ్ఞప్తిచేసారు.

ఘనంగా న్యూ ఇయర్ వేడుకలు

జి.మాడుగుల, మనం న్యూస్. మండల కేంద్రంలో 2017 వ ఆఖరి రోజు ఆదివారం కావడంతో న్యూ ఇయర్ వేడుకల్ని చాలా ఆనందంగా జరుపుకుని ప్రతీ ఒక్కరు కొత్త సంవత్సరంలో అడుగెట్టి మంచి ఆయురారోగ్యాలుతో ఉండాలని రాత్రి ఆదివారం 12 గంటల తర్వాత ఒకరికొకరు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ ఎంతో ఎంజాయ్ చేశారు.ఇందులో భాగంగా మండల కేంద్రంలో స్థానిక చెరువు వద్ద స్థానికులు, మహిళలు ఆర్ధిక సహాయంతో భోజన కార్యక్రమం ఏర్పాటు చేసి ఆప్యాయంగా అందరికీ బోజనాలను వడ్డించారు. అలాగే ఆదివారంనాడు రాత్రి 12 గంటలకి మహిళలు. చిన్నారులతో బారీ కేక్ కట్ చేశారు. ఈ సందర్భంంగా గత సంవత్సరం జరిగిన జ్ఞాపకాలను గుర్తు చేసుకొని ఎంజాయ్ చేశారు.

నూతన సంవత్సర సందడి

ఆమదాలవలస,మనంప్రతినిధి: కొత్త సంవత్సరం వేళ శుభాకాంక్షలు తెలిపేందుకు వివిద పార్టీల నేతల ఇళ్లవద్ద అభిమానులు బారులు తీరారు.ముఖ్యంగా ప్రభుత్వవిప్ కూనరవికుమార్ నివాసగృహం మరియు పార్టీకార్యాలయం వద్ద ఏర్పాటుచేసిన కొత్తసంవత్సరం వేడుకలను విప్ కార్యకర్తలతో కేకు కట్‌చేసి ఘనంగా ప్రారంబించారు.దీంతో తెలుగుదేశంపార్టీనాయ కు లు,కార్యకర్తలు,ప్రభుత్వఉద్యోగులు,అదికారులు,పొందూరు,బూర్జ,సరుబుజ్జిలి,ఆమదాలవలస మున్సి పాలి టీ,మండలాలకు చెందిన వారు అధికసంఖ్యలో తరలి వచ్చ్చి కొత్తసంవత్సర శుభాకాంక్షలు అందచేసారు.అలాగే వైఎస్సార్‌కాం గ్రెస్ పార్టీనాయకులు తమ్మినేని సీతారామ్ ఇంటివద్ద ఆ పార్టీకి చెందిన నాయకులు,కార్యకర్త లు,అభిమానులు అధికసంఖ్య ల్లో వచ్చి తమ అభిమాన నాయకుడికి శుభాకాంక్ష లు తెలియజేసా రు.అలాగే కాంగ్రెస్ పార్టీకి చెందిన మాజీ శాసనసభ్యురాలు బొడ్డేపల్లి సత్యవతి,మాజీ మున్సిపల్ చైర్మన్ బొడ్డేపల్లి రమేష్ ఇంటివద్ద కూడా నూతన సంవత్సరం సందడి కనబడింది.ఆ పార్టీ అభిమానులు నాలుగుమండలాల నుండి తరలివ చ్చికొత్త సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. మున్సిపాలిటీ పరిదిలో గల మున్సిపాలిటీ అద్యక్షు రాలు తమ్మినేని గీతావిద్యాసాగర్ ఇంటివద్ద కూడా నూతన సంవత్సర వేడుకలు ఘనంగా అభిమా నులు మద్య నిర్వహించారు.కార్యాలయ ఉద్యోగు లు,పార్టీకా ర్యకర్తలు,అభిమానులు, తమ అభిమాన నాయకురాలికి బొకేలు అందచేసి కొత్తసంవత్సర వేడుకల సంధర్భంగా గ్రీటింగ్‌లు అందచేసి శుభా కాంక్షలు తెలిపారు.అలాగే తొగరాం గ్రామంలో మండల అద్యక్షురాలు తమ్మినేని శారద ఇంటివద్ద నూతనసంవత్సర సందడి నెలకొంది.అలాగే బిజేపి నియోజకవర్గ ఇన్‌చార్జు పాతిన గడ్డెయ్య కార్యాలయంలో అభిమానులు సందడి చేసారు. తమ్మయ్యపేటలో రాష్ట్ర కనీసవేతన బోర్డు కమిటీ సభ్యులు కోట గోవిందరావు ఇంటివద్ద అనేక మంది కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.కొత్త సంవత్సరం సంధర్భంగా పూలదుకాణాలు,స్వీట్ దుకాణాల వద్ద జనసందడి నెలకొం ది.కొత్త సంవత్సరవేడుకలును తమఅ భిమాననాయకుల మద్యఅభిమానులుఘనంగాజరుపుకున్నారు.



ప్రభుత్వవిప్ కూన రవికి అభినందనలు తెలుపుతున్న అభిమానులు

కార్మికుల బ్రతుకుల్లో వెలుగులు నింపండి

వేతన బోర్డుకమిటీ సభ్యులు కోట ని కోరిన కార్మికులు

ఆమదాలవలస,మనంప్రతినిధి: జిల్లా లో గల దూసి కాన్‌కాస్ట్ కర్మాగారం యాజమాన్యం గత ఏడు నెలలుగా జీతాలు ఇవ్వకుండా కార్మికులుకు తీరని అన్యాయం చేసిందని,ఈ కొత్తసంవత్సరం లో నైనా కార్మికుల బ్రతుకుల్లో వెలుగులు నింపాలని రాష్ట్ర కనీసవేతన బోర్డు సభ్యులు కోట గోవిందరావుని దూసి కాన్‌కాస్ట్ కార్మికులు వేడుకున్నారు.సోమవారం నూతన సంవత్సరం సంధర్భంగా తమ్మయ్యపేటలో నున్న కోట స్వగృహంలో కార్మికులు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సంధర్భంగా కోట నుకలిసిన కార్మికులు ఏడునెలలుగా జీతాలు ఇవ్వకుండా కర్మాగారం యాజమాన్యం లాకౌట్ ప్రకటించిందని,ఇది కార్మిక చట్టాలకు వ్యతిరేకమని,దీనిని ప్రభుత్వం చొరవ చూపి తిరిగి తెరిచేవిధంగా చర్యలు తీసుకోవాలని కోరగా కార్మికుల సమస్యలను పరిష్కరించుటకు తన శాయశక్తుల కృషి చేస్తానని కార్మికులకు కోట గోవిందరావు హామి నిచ్చారు.మాజీ ఎమ్‌పిపి వండాన ఉదయ్‌కుమార్,కార్మికసంఘ నాయకులు ఉన్నారు.



మాటలుచెప్పే పెదవులుకన్న సాయంచేసే చేతులుమిన్న



లెప్రసీ రోగులకు స్వీట్లు బట్టలు అందిస్తున్న దృశ్యం

ఆమదాలవలస,మనంప్రతినిధి: సమాజంలోని నిరాధరణకు గురైన వారిని ఆదుకోవడమే తమ లక్ష్యమని,మాటలు చేప్పే పెదవులుకన్న సాయం చేసే చేతులుమిన్న అని లొద్దలపేట,సూర్యవలంటరీ ఆర్గనైజేషన్ సంస్ద అద్యక్షురాలు కింతలి శ్రీలత అన్నారు.సోమవారం కొత్త సంవత్సర సంధర్భంగా లెప్రసీ కాలనీవాసులు కు స్వీట్లు,దుస్తులు అందచేసారు.ఈసంధర్భంగా పాల్గోన్న ఆమె మాట్లాడుతూ పదిమందికి పనికివచ్చే పనికిఅందరు ముందుకు రావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సంస్దసభ్యులుపూజారి.రమణమూర్తి తదితరులు పాల్గోన్నారు.

నిరుపేదలకు దుప్పట్ల పంపిణీ

మనంన్యూస్,ఎల్ఎన్‌పేట : లక్ష్మీనర్సుపేట, ఇందిరానగర్ కాలనీలో నూతన సంవత్సరం సంధర్భంగా నిరుపేదలకు దుప్పట్లు పంపిణీ ,విధ్యార్ధినులకు ముగ్గుల పోటీలను శివశక్తి పౌండేషన్ ఆధ్వర్యంలో పంపిణీ కార్యక్రమము చేపట్టారు. ఈ సందర్భంగా పౌండేషన్ అధ్యక్షులు శివాజీ పాణిగ్రాహి మాట్లాడుతూ ప్రతీ ఏడాది నూతన సంవత్స వేడుకలు సందర్భంగా నిరుపేదలకు దుప్పట్లు పంపిణీ చేయడం, విద్యార్ధినులకు ముగ్గుల పోటీలను నిర్వహించి బహుమతులు అందజేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమములో సర్పంచ్ ముగడ వెంకటరమణమ్మ, ముగడ సూర్యనారాయణ, జనార్ధనరావు, రాష్ట్ర దివ్యాంగుల సంఘ సభ్యులు ఎం.కె మిశ్రో తధితరులు పాల్గొన్నారు.

దినఫలం (జనవరి 2)

మేషం (అశ్విని, భరణి, కృత్తిక 1)




ఆధ్యాత్మిక చింతన పెరుగుతుంది. దేవాలయాల సందర్శనకు అవకాశం ఉంది. కొత్త సంవత్సరం బాగానే మొదలవుతుంది. ఆదాయం ఆశాజనకంగా ఉంటుంది. ప్రేమ వ్యవహారాలు ఫలిస్తాయి. వినోద కాలక్షేపం చేస్తారు.

వృషభం (కృత్తిక 2, 3, 4, రోహిణి, మృగశిర 1, 2)



ఉద్యోగంలో కొత్త బాధ్యతలు మీద పడతాయి.శని, గురు గ్రహాలు ప్రతికూలంగా ఉండడం వల్ల ప్రతి పనీ ఆలస్యంగా పూర్తవుతుంటుంది.వృత్తి ఉద్యోగాల్లో పరిస్థితులు అనుకూలంగానే ఉంటాయికానీ,ఇంటిపరిస్థితులేప్రతికూలంగా ఉంటాయి.

మిధునం (మృగశిర 3, 4, ఆర్ద్ర, పునర్వసు 1.2. 3)




కొత్త సంవత్సరం బాగానే ప్రారంభం అవుతుంది. సంతానం నుంచి శుభ వార్తలు వింటారు. ప్రేమలు ఫలిస్తాయి. పెళ్లి కుదిరే అవకాశం ఉంది. సమీప బంధువులొకరి ఆరోగ్యం ఆందోళన కలిగిస్తుంది. పనులలో ఆటంకాలు ఎదురవుతాయి.

కర్కాటకం (పునర్వసు 4, పుష్యమి, ఆశ్లేష)



కొత్త సంవత్సరం మిశ్రమ ఫలితాలతో ప్రారంభం అవుతుంది. స్థాన చలనానికి అవకాశం ఉంది. ఆదాయం బాగానే ఉంటుంది. స్నేహితుల మీద డబ్బులు ఖర్చులు చేస్తారు. బంధువులు ముఖం చాటేస్తారు. మీ ఆరోగ్యం నిలకడగానే ఉంటుంది.

సింహం (మఖ, పుబ్బ, ఉత్తర 1, 2, 3)



కొత్త సంవత్సరం కొన్ని ప్రతికూలతలతో ప్రారంభం అవుతుంది. ఆదాయానికి, ఆరోగ్యానికి లోటు ఉండదు. ఇంటా బయటా ఒత్తిడి పెరుగుతుంది. తోబుట్టువులతో విభేదాలు తలెత్తవచ్చు. విందులు వినోదాల్లో పాల్గొంటారు.

కన్య (ఉత్తర 4, హస్త, చిత్త 1, 2)



కొత్త సంవత్సర ప్రారంభం బాగానే ఉంటుంది. ఆదాయం పెరుగుతుంది. అయితే ఖర్చులు పెరుగుతాయి. కోర్టు కేసులు పరిష్కారం అవుతాయి. ఉద్యోగంలో పని భారం పెరుగుతుంది. ఇంట్లో ఎవరితోనూ వాదోపవాదాలకు దిగకండి.

తుల (చిత్త 3, 4, స్వాతి, విశాఖ 1, 2, 3)



కొత్త సంవత్సరం ఫలితాలు మిశ్రమంగా ఉన్నాయి. ఇంట్లో పిల్లలతో కాలక్షేపం చేస్తారు. ఇల్లు కొనాలనే ఆసక్తి పెరుగుతుంది. ఉద్యోగంలో బదిలీ సూచనలున్నాయి. బాధ్యతలు పెరుగుతాయి. పెళ్లి సంబంధాలు కుదురుతాయి.

వృశ్చికం (విశాఖ 4, అనూరాధ, జ్యేష్ఠ)



కొత్త సంవత్సరంలో బంధుమిత్రులతో శుభ కార్యాల్లో పాల్గొంటారు. సంతానం నుంచి శుభ వార్తలు వింటారు. ఆదాయానికి మించి ఖర్చు పెరుగుతుంది. ఆర్థిక ఇబ్బందుల నుంచి గట్టెక్కుతారు. మానసిక ప్రశాంతత తగ్గుతుంది.

ధనస్సు (మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1)




కొత్త సంవత్సరం బాగానే ప్రారంభం అవుతుంది. అదనపు ఆదాయం కోసం ప్రయత్నాలు చేస్తారు. బంధుమిత్రుల రాకపోకలు ఎక్కువవుతాయి. ఇల్లు మారే సూచనలున్నాయి. ప్రమోషన్ వచ్చే అవకాశం ఉంది.

మకరం (ఉత్తరాషాఢ 2,3,4, శ్రవణం, ధనిష్ట 1,2)




కొత్త ఏడాది బాగానే ప్రారంభం అవుతుంది. నచ్చిన ఉద్యోగానికి మారతారు. ఖర్చులు ఆదాయంతో పోటీపడతాయి. ప్రేమ వ్యవహారాలు బెడిసికొట్టే అవకాశం ఉంది. పిల్లలు చదువుల్లో పురోగతి సాధిస్తారు. ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించాలి.

కుంభం (ధనిష్ఠ 3,4, శతభిషం, పూర్వాభాద్ర 1,2,3)



కొత్త సంవత్సరం బాగానే అనుకూలంగానే ప్రారంభం అవుతుంది. ఆదాయానికి, ఆరోగ్యానికి ఢోకా ఉండదు. ప్రమోషన్ రావొచ్చు. పెళ్లి బాజాలు మోగుతాయి.

మీనం (పూర్వాభాద్ర 4, ఉత్తరాభాద్ర, రేవతి)



కొత్త సంవత్సరం మిశ్రమ ఫలితాలతో ప్రారంభం అవుతుంది. వ్యాపారం లేదా స్వయం ఉపాధిలో ఉన్నవారికి ఇది అనుకూల సమయం. ఉద్యోగులకు ఆదాయ వ్యయాలు సమానంగా ఉంటాయి. పెళ్లి సంబంధాలు కుదురుతాయి.

గూడెంకాలనీ రోడ్డు పనులు ప్రారంభం

- ఏడాదిన్నరగా జాప్యం..మనం కదనంతో కదలిక

- 130 మీటర్ల రోడ్డు మేర రోడ్డు నిర్మాణానికి చర్యలు



గూడెంకాలనీలో ప్రారంభమైన అంతర్గత రహదారుల నిర్మాణం



నిర్మాణ పనులు చేపడుతున్న కూలీలు

గూడెంకొత్తవీధి, జనవరి 1, మనంన్యూస్: రోడ్డు నిర్మాణం మంజూరై ఏడాదిన్నరగా జరగని పనులు ఎట్టకేలకు ప్రారంభించారు. మనం కదనంతో అధికారులు, ప్రజాప్రతినిధుల్లో కదలిక వచ్చింది రోడ్డు నిర్మాణానికి చర్యలు తీసుకున్నారు. ఈమేరకు సోమవారం ఈ పనులు ప్రారంభించారు. వివరాల్లోకి వెళితే. గూడెంకాలనీలో అంతర్గత రహదారుల నిర్మాణానికి ఏడాది క్రితం అనుమతులు మంజూరయ్యాయి. ఈ నిర్మాణానికి సంబందించి 450 సిమ్మెంటు కూడా ప్రభుత్వం మంజూరు చేసింది. అయితే సిమ్మెంటు ఎక్కడుందో తెలియక, పనులు జరగక అలా ఏడాదిన్నరగా ఈ రోడ్డు నిర్మాణ పనులపై జాప్యం జరిగింది. దీనిపై డిసెంబరు 27న 'సిమ్మెంటు మాయం..నిర్మాణంలో జాప్యం' శీర్షికన కథనం ప్రచురితమైంది. ఈ కథనానికి స్పందించిన అధికారులు వెంటనే పనులు ప్రారంభించాలని ఆదేశించారు. దీంతో గుత్తేదారుడు సోమవారం నిర్మాణ పనులు ప్రారంభించారు. అంతర్గత రోడ్ల కోసం ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న స్థానికులు రోడ్డు నిర్మాణం జరుగుతుండటంపై హర్షం వ్యక్తం చేస్తున్నారు. అయితే గ్రామం మొత్తం రోడ్డు నిర్మాణం జరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.

అట్టహాసంగా నూతన సంవత్సర వేడుకలు

అనకాపల్లి, మనం న్యూస్ : పట్టణంలో నూతన సంవత్సర వేడుకలు సోమవారం అట్టహాసంగా జరిగాయి. వివిధ పార్టీల నాయకులకు శభాకాంక్షలు తెలిపేందుకు నియోజకవర్గం నలుమూలల నుంచి అన్ని పార్టీల నాయకులు, కార్యకర్తలు అనకాపల్లి విచ్చేయడంతో సందడి వాతావరణం కనిపించింది. పూలబొకేలు, దండలు హాట్ కేకుల్లా అమ్ముడుపోయాయి. స్థానిక ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ శ్రీనూకాంబిక అమ్మవారి ఆలయ కళ్యాణ మండపంలో వేడుకలను నిర్వహించారు. నియోజకవర్గం నలుమూలల నుంచి దేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు వచ్చి ఆయనకు అభినందనలు తెలిపారు. వచ్చిన వారిని అలరించడానికి ఆలయ ఆవరణలో మాజిక్ షో కూడా ఏర్పాటు చేశారు. మాజీమంత్రి దాడి వీరభద్రరావు స్వగృహంలో కూడా పెద్ద ఎత్తున సందడి కనిపించడం విశేషం. ప్రస్తుతం ఆయన ఏ పార్టీ నాయకుడు కాకున్నప్పటికీ అభినందనలు తెలపడానికి వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన జనసందోహంతో పెదరామస్వామి కోవెల ప్రాంతమంతా కోలాహలంగా కనిపించింది. అలాగే ఎంపీ అవంతి శ్రీనివాసరావు కార్యాలయం వద్ద కూడా కార్యకర్తలు హంగామా చేశారు. వివిధ శాఖల అధికారులు, పార్టీశ్రేణులు వచ్చి అభినందనలు తెలిపారు. అలాగే వైకాపా పట్టణ శాఖ అధ్యక్షుడు మందపాటి జానకిరామరాజు కార్యాలయంలో ఆ పార్టీ కార్యకర్తలు ఘనంగా నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఇక పట్టణంలోని పలు ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. మెయిన్‌రోడ్‌లోని పలు దుఖానాలు కొనుగోలు దారులతో కిక్కిరిసి కనిపించాయి.

ఒకరిద్దరు వెళ్లినంత మాత్రాన నష్టం లేదు

ప్రజలే వారికి తగిన బుద్ధి చెబుతారు

కాంగ్రెస్ ఖాళీ అనే పదం వెనక్కి తీసుకోవాలి

పీసీసీ మైనార్టీ సెల్ ఉపాధ్యక్షులు ముస్తాక్ మహ్మద్



(మనం ప్రతినిధి శ్రీకాకుళం) రాజకీయ , అధికార వ్యక్తిగత ప్రయోజనాల కోసం ఇటీవల జిల్లాలో ఒకరిద్దరు నాయకులు కాంగ్రెస్‌ను వీడి టీడీపీలో చేరినంత మాత్రాన కాంగ్రెస్ పార్టీకి ఎటువంటి నష్టం లేదని సుదీర్ఘ 133 ఏళ్ల చరిత్ర కలిగిన కాంగ్రెస్ పార్టీని ఎవరూ నష్టం కలిగించలేరని పీసీసీ మైనార్టీ సెల్ ఉపాధ్యక్షులు ముస్తాక్‌మహ్మద్ స్పష్టంచేసారు. కొంత మంది టీడీపీకి చెందిన ముఖ్య నాయకులు జిల్లా కాంగ్రెస్ పార్టీ ఖాళీ అయిందని మాట్లాడడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని ఈ పదాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్‌చేసారు. ఈమేరకు స్థానిక ఇందిరావిజ్ఞాన్‌భవన్‌లో నిర్వహించిన సమావేశంలో గ్రంధాలయ మాజీ ఛైర్మన్ డీవీఎస్.కె.ప్రసాద్, జిల్లా ఎస్సీసెల్ అధ్యక్షులు బణ్ణ రాము తదితరులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజకీయాల్లోనైతిక విలువలు ఎంతో ముఖ్యమైనవని ఎంతో ఉన్నతికి అస్కారం అవకాశం కల్పించిన పార్టీని వదిలి వేరే పార్టీలో చేరడం ప్రజలు నిశితంగా గమనిస్తున్నారని తగిన సమయంలో వారే ఈ నేతలకు బుద్ధి చెబుతారన్నారు.

లక్ష్మీపురంలో పూరిల్లు దగ్ధం



భీమునిపట్నం, మనం న్యూస్: బీమిలి మండలంలోని లక్ష్మీపురం గ్రామంలో సోమవారం జరిగిన అగ్నిప్రమాదం లో కాళ్ల సన్యాసికి చెందిన పూరిల్లు దగ్ధమైంది. సమాచారం అందుకున్న చిట్టివలస అగ్నిమాపక సిబ్బంది హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకుని చుట్టుపక్కల పూరిళ్లకు మంటలు వ్యాప్తి చెందకుండా మంటలను అదుపు చేసారు. ఇల్లు తాళం వేసి ఉండటంతో ఎవరికి ఎటువంటి ప్రాణ నష్టం లేనప్పటికీ ఇంట్లో నిల్వ ఉంచిన 14 ధాన్యం బస్తాలు, సుమారు పదిహేను వేల నగదు, గెపకరణాలు దగ్ధంఅవటంతో సుమారు లక్ష రూపాయలు ఆస్తి నష్టమైనట్లు అధికారులు అంచనా వేశారు. ప్రమాదానికి గల కారణాలు తెలియ రాలేదు. గ్రామ సర్పంచ్ కురుభక్త జోగినాయుడు ఘటనా స్థలాన్ని సందర్శించారు.

ముగ్గుల పోటీలు నిర్వహణ



కొయ్యూరు, మనం న్యూస్ :మండలంలో సోమవారం మండల కేంద్రం లో నూతన సంవత్సరం సందర్భంగా గిరిజన సమాఖ్య ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ సంద ర్భంగా గిరిజన సమాఖ్య ఉపాధ్యక్షుడు గోకిరి చిన్నారావు మాట్లాడు తూ కొత్త సంవత్సరంలో గిరిజనులు అంతా కలసి సుభిక్షంగా కలసి మెలసి ఉండాలని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ముగ్గుల పోటీలలో పలువురు మహిళలు ఉత్సాహంగా పాల్గొన్నారు. దీనిలో గెలిచిన వారికి బహుమతులు అందజేశారు.

ఉత్సాహంగా శ్రీరాముని పల్లకి ఊరేగింపు



కొయ్యూరు, మనం న్యూస్: మండలంలో సోమవారం పిట్టాచలం మరియు నడింపాలెం, చింతలపూడి మరియు తదిర గ్రామాలలో ప్రజలు సీతారాములతో కూడిన పల్లకిని ఊరేగింపు చేశారు ఈ సందర్భంగా పలువురు మహిళలు రాముల వారి పల్లకిని ఊరేగింపు పలు గ్రామాలకు తిప్పారు ఈ సందరేంగా పలువురు స్వామివారిని దర్శించుకున్నారు .

విచ్చలవిడిగా కోడి పందాలు



కొయ్యూరు, మనం న్యూస్:మండలంలో గత నాలుగు రోజులు నుండి నడింపాలెం పంచాయితీ గన్నర్లపాలెం మరియు చుట్టూ పక్కల పలు గ్రామాలలో విచ్చల విడిగా కోడిపందాల రాయిల్లు మరియు పేకాట రాయుల్లు విజంభిస్తున్నారు. పలువురు కోడి పందాలను యధేచ్చగా నిర్వహిస్తున్నారు. ఇక్కడ ఇన్ని రోజులుగా కోడి పందాలు జరుగుతున్నప్పటికీ ఏ ఒక్క అధికారులు కానీ పోలీసులు గానీ రాకపోవడం గమనార్హం. సాధారణంగా అప్పుడప్పుడు ఏ గ్రామ దేవతల తీర్థ మెత్సవాలలో మాత్రమే కోడి పందాలు నిర్వహించేవారు కాని ప్రస్తుతం ఏ పండగ లేకపోయినా కోడి పందాలు అధిక సంఖ్యలో జరుగుతుండడాన్ని చూసి పలువురు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. ఇక్కడ కోడి పందాలే కాక పేకాటలో కూడా అధిక సంఖ్యల్లో జరుగుతుంది. ఈ కోడి పందాలు మరియు పేకాటలలో వేలు నుండి లక్షలు రూపాయలు దాగా చేతులు మారుతున్నాయి. ఇప్పటికైన పోలీసులు స్పందించి వీటిని అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు .

రౌడీల నుంచి రక్షణ కల్పించండి

అనకాపల్లి, మనం న్యూస్ : రౌడీల నుంచి తమకు రక్షణ కల్పించాలని పట్టణంలోని వన్ వే ట్రాఫిక్ రోడ్ ప్రాంతానికి చెందిన మహిళలు సోమవారం పట్టణ పోలీస్ స్టేషన్ ముందు ఆందోళన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మహిళలు మాట్లాడుతూ తమ వీధికి రాత్రి కొంతమంది మద్యం సేవించిన కుర్రాళ్ళు వచ్చి హల్ చల్ చేసారని ఇదేమిటని ప్రశ్నించిన తమ వీధి కుర్రాళ్ళపై వారు దౌర్జన్యం చేసారని అన్నారు. తాము గట్టిగా నిలదీయడంతో వారు వెళ్లి పోయి సుమారు రాత్రి 2గంటల సమయంలో మళ్లీ వచ్చి దౌర్జన్యానికి పాల్పడ్డారని అన్నారు. లాముపాటి దుడ్డు కర్రలు తీసుకువచ్చి మహిళలు అని చూడకుండా తమను దుర్భాషలాడుతూ వీరంగం వేసారని అన్నారు. అలా వచ్చిన గ్యాంగ్‌లో దయానంద్ అనే యువకుడు మరింత రెచ్చిపోయాడని, ఇతనిపై ఇప్పటికే పలు కేసులుండడం వలన తాము భయభ్రాంతులకు గురి అవుతున్నామని అన్నారు. ఇది చాలదన్నట్లు మళ్లీ ఉదయం కూడా వచ్చి దుర్భాషలు ఆడుతున్నారని వీరి నుంచి తమకు రక్షణ కల్పించాలని కోరారు.

మంత్రి, ఎంపీని కలిసిన మండల టీడీపీ నాయకులు



(మనం న్యూస్ శ్రీకాకుళం రూరల్) శ్రీకాకుళం రూరల్ మండలం టీడీపీ నాయకులు ఎంపీటీసీ గొండు శంకర్ ఆధ్వర్యంలో మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు, ఎంపీ కింజరాపు రామ్మోహన్నాయుడులను కలిసి నూతన సంవత్సర శ/భాకాంక్షలు అందజేసారు. నిమ్మాడ స్వగ్రామానికి మండల టీడీపీ నాయకులు వెళ్లి నూతన సంవత్సర శుభాకాంక్షల జ్ఞాపికలను అందజేసి అభినందించారు. మండల తెలుగు యువత అధ్యక్షులు డాక్టర్ పంగ రమేష్, తోపాటు మండల కోఆప్సన్ నాయకులు షేక్ మహ్మద్, టీడీపీ నాయకులు పెన్నింటి శ్రీను, పల్లా రమణ తదితరులు మంత్రి, ఎంపీలను కలిసి పుష్పగుచ్చం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

మంత్రి గంటాకు డైట్ విద్యార్థుల వినతి

భీమునిపట్నం, మనంన్యూస్: డైట్ విద్యార్థులకు ప్రథమ సంవత్సరం పరీక్షలు నిర్వహించాలని కోరుతూ రాష్ట్ర మానవ వనరుల శాఖా మంత్రి గంటా శ్రీనివాసరావుకు డైట్ విద్యార్థులు వినతిపత్రాన్ని అందచేశారు. సోమవారం టిడిపి క్యాంప్ కార్యాలయంలో మంత్రిని కలిసిన డైట్ విద్యార్థులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి అనంతరం 2016–18 బ్యాచ్ డైట్ విద్యార్థులకు పరీక్షలు నిర్వహించి టెట్, డీఎస్సీ కు అవకాశం కల్పించాలని కోరారు. అందుకు సానుకూలంగా స్పందించిన మంత్రి ఒక వారం లోగా షెడ్యూల్ విడుదల చేస్తానని , అవకాశం లేనిచో ప్రత్యేకంగా టెట్, డీఎస్సీ నిర్వహిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డైట్ విద్యార్థులు జి.ప్రవీణ్, డివిఎస్.రత్నాకర్, ఎస్కే. నజీర్ ఉద్దీన్, ఆర్.గిరి చరణ్, ఈ. ప్రసన్న, ఎం.పల్లవి, సిహెచ్.లోకేశ్వరి, ఎం.గీత తదితరులు పాల్గొన్నారు.

నేటి నుండి 11వరకు జన్మభూమి-మా ఊరు

జి.మాడుగుల, మనం న్యూస్. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న జన్మభూమి-మాఊరు కార్యక్రమాన్ని నేటి నుండి 11వ తేదీ వరకు నిర్వహించేందుకు అన్నీ ఏర్పాట్లు చేశామని స్థానిక ఎంపీడీవో ప్రేమాకర రావు స్థానిక విలేకరుల తో మాట్లాడారు. ఈ సందర్భంగా మండలం లోని 17 పంచాయతీలో అన్ని గ్రామాల్లో అధికారులు పర్యటించి ఆయా గ్రామాల్లో ఉన్న సమస్యలను గుర్తించి తద్వారా వాటిని పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. అలాగే ఈ కార్యక్రమం ద్వారా ప్రతీ కుటుంబానికి మరుగుదొడ్లు నిర్మిస్తున్న తీరు గమనించాలి. అలాగే అర్హులైన వారికి పింఛన్లు అందుతున్నాయా లేదా పర్యవేక్షించాలని తెలిపారు. నేడు మండలంలోని కే. కోడాపల్లి,కుంబి డిసింగి,వంజరి, గెమ్మెలి పంచాయతిలలో ఈ కార్యక్రమం జరుగుతుందని ఆయన తెలిపారు.

ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు



పాడేరు, మనం ప్రతినిధి: పాడేరు శాసన సభ్యురాలు గిడ్డి ఈశ్వరి క్యాంపు కార్యాలయంలో ఆదివారం రాత్రి నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరితో పాటుగా, తెలుగుదేశం పార్టీ నాయకులు రొబ్బి రాము, వేమగిరి సత్యన్నారాయణ, గోవింద్ మాష్టారు పలువురు పట్టణ ప్రముఖులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ముందుగా బాణా సంచాపేళుళ్లతో గత సంవత్సరానికి ముగింపు పలుకుతూ కొత్త ఏడాదికి స్వాగతం పలికారు. అనంతరం నూతన సంవత్సర వేడుకల కేకును ఎమ్మెల్యే కట్ చేసి అందిరికీ అందించారు. ఈ నూతన సంవత్సరం మన్యంలోని ప్రతి ఒక్కరికీ మంచి జరగాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి ఆకాంక్షించారు.

13వ రోజు కొనసాగిన నిరాహార దీక్ష

పాడేరు, మనం ప్రతినిధి: పాడేరు సమగ్ర గిరి జనాభివృద్ధి సంస్థ కార్యాలయం ఎదుట గత 12 రోజులుగా నిరాహారదీక్షలు చేస్తున్న హెల్త్ అసిస్టెంట్లు నూతన సంవత్సరం వేళ సోమవారం కూడా తమ ఆందోళనను కొనసాగించారు. తొలగించిన 95 మంది ఉద్యోగులను విధుల్లోనికి తీసుకోవాలని నిరాహారదీక్షలు చేస్తున్నా ప్రభుత్వానికి, ఉన్నతాధికారులకు ఎటువంటి చలనం లేకపోవడాన్ని గిరిజన కాంట్రాక్ట్ పారామెడికల్ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు కె.లక్ష్మణరావు దుయ్యబట్టారు. ఇప్పటికైనా పాడేరు ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి, జిల్లా అదనపు వైద్య ఆరోగ్య శాఖాధికారి స్పందించి ఉన్నతాధికారులతో సంప్రదింపులు జరిపి తొలగించిన 95 మందిని సంవత్సర కాల పరిమితితో తిరిగి నియామక ఉత్తర్వులు ఇవ్వాలని మెడికల్ అండ్ హెల్త్ డివిజన్ ప్రధాన కార్యదర్శి శెట్టి నాగరాజు డిమాండ్ చేసారు.

గిడ్డి ఈశ్వరికి పాత్రికేయుల న్యూఇయర్ గ్రీటింగ్స్



పాడేరు, మనం ప్రతినిధి: విశాఖ ఏజెన్సీ డివిజనల్ కేంద్రమైన పాడేరు ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు సోమవారం శాసన సభ్యురాలు గిడ్డి ఈశ్వరికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసారు. పాడేరులోని ఎమ్మెల్యే కాంపు కార్యాలయంలో ఆమెను కలిసి ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ సందర్భంగా నూతన సంవత్సరములో మన్యం వాసులకు అంతా మంచి జరుగుతుందని, మోదకొండమ్మ అమ్మవారి ఆశీస్సులు, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు ఆశీస్సులు మన్యం వాసులపై ఎప్పుడు ఉంటాయన్నారు ఎమ్మెల్యే ఈశ్వరి. ఈ కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయులు పి.సత్యన్నారాయణ, పి.డి.చక్రవర్తి, గురునాద్, మహేశ్, పండునాయక్ తదితర్లు పాల్గొన్నారు.

మహిళలు అన్ని రంగాలలో దూసుకుపోవాలి

అనకాపల్లి, మనం న్యూస్ : మహిళలు అన్ని రంగాలలో మగవారితో పోటీ పడి దూసుకుపోవాలని శ్రీనూకాంబిక అమ్మవారి ట్రస్టు మాజీ ఛైర్మన్ కొణతాల వెంకటరావు అన్నారు. ఆదివారం రాత్రి పలు డ్వాక్రా సంఘాల మహిళలలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మహిళలు ఐక్యంగా ఉద్యమించి సమస్యలను పరిష్కరించకోవాలని అన్నారు. ముఖ్యంగా ప్రతి మహిళ ఆర్థికంగా ఎదగాలని ఆయన కోరారు. ఆనంతరం నూతన సంవత్సర శుభాకాంక్షలను పరస్పరం తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో కాయల ప్రసన్న, ముప్పన గిరిజ, గట్రెడ్డి అమ్మాజీ, పప్పల శాంతి, కొరుప్రోలు జయలక్ష్మి, కె.జోగారత్నం, శ్రీవారి సేన సభ్యులు పాల్గొన్నారు.

నిరుపేదలకు వస్త్రాల పంపిణీ

తుమ్మపాల(అనకాపల్లి), మనం న్యూస్ : మండలంలోని తుమ్మపాల ఇందిరా కాలనీలోని గల బెత్లెమ్ ప్రార్థనా మందిరంలో జరిగిన నూతన సంవత్సర వేడుకలలో భాగంగా నరుపేదలకు వస్త్రాలను పంపిణీ చేసారు. ఈ సందర్భంగా చర్చి ఫాదర్ సుధాకర్ మాట్లాడుతూ నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరుపుకునే కంటే సేవా కార్యక్రమాలు ప్రతి ఒక్కరూ చేపట్టాలని అన్నారు. నిరుపేదల జీవితాలలో కూడా నూతన కాంతులు నింపే విధంగా కార్యక్రమాలు చేపట్టాలని కోరారు. అనంతరం కేక్ కట్ చేసి అందరికీ మిఠాయిలు పంచారు. ఈ కార్యక్రమంలో సునీత, ఇస్సాక్, ప్రేమ్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ఓపెన్ స్కూల్ ఫీజుల గడువు పెంపు

గూడెంకొత్తవీధి, జనవరి 1, మనంన్యూస్: ఓపెన్ స్కూల్ ద్వారా పదవ తరగతి పరీక్షల్లో పాల్గొనేందుకు పరీక్ష ఫీజుల గడువు పెంచారని గూడెంకొత్తవీధి ఓపెన్ స్కూల్ నిర్వహకురాలు మఋదుబాషిణి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎటువంటి అపరాధ రుసుం లేకుండా ఈనెల 11వరకు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. రూ. 25 అపరాధ రుసుంతో 12 నుంచి 18వరకు, రూ. 50 అపరాధ రుసుంతో 19 నుంచి 27వరకు ఫీజులు కట్టేందుకు అవకాశం ఉందన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.






ఆహ్లాదకరంగా న్యూ ఇయర్ వేడుకలు



విజయనగరం ప్రతినిధి, మనం న్యూస్: నూతన సంవత్సర వేడుకలు సోమవారం జిల్లా వ్యాప్తంగా ఘనంగా జరిగాయి. జిల్లా కేంద్రం విజయనగరంలో జిల్లా ఉన్నతాధికారులు, ప్రజా ప్రతినిధులు, రాజకీయ నేతల కార్యాలయాలు, నివాసాల వద్ద అభిమానులు, ఆత్మీయుల సందడి కనువిందు చేసింది. ఆదివారం రాత్రి నుంచి పట్టణంలోని పలు ప్రాంతాల్లో కొంతమంది ఔత్సాహికులు నిర్వహించిన న్యూ ఇయర్ వేడుకలు ఆద్యంతం అలరించాయి. ప్రజలు కూడా అధిక సంఖ్యలో న్యూ ఇయర్ వేడుకల్లో పాల్గొని అర్ధరాత్రి వరకు సందడి చేశారు. అవాంఛనీయ ఘటనలు, మద్యం నియంత్రణకు జిల్లా పోలీస్ శాఖ చేపట్టిన చర్యలు చాలా వరకు సత్ఫలితాలను ఇచ్చాయి. ఇదిలావుంటే సోమవారం ఉదయం నుంచి సాయంత్రం వరకు జిల్లాలో కొత్త సంవత్సరం సందడి కనిపించింది. బొబ్బిలిలో కోటలో రాష్ట్ర గనుల శాఖా మంత్రి ఆర్‌వీఎస్‌కె రంగారావు నివాసంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి.అధికారులు, అభిమానులు, నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున ఈ వేడుకల్లో పాల్గొని మంత్రి సోదరులకు శుభాకాంక్షలు తెలిపి తమ అభిమానాన్ని చాటుకున్నారు. అదేవిధంగా సోమవారం సాయంత్రం జిల్లా పరిషత్ గెస్ట్ హస్‌లో మంత్రి సుజయ్ కృష్ణ రంగారావు ప్రజాప్రతినిధుల, అధికారులు మధ్య న్యూ ఇయర్ వేడుకలను ఘనంగా జరుపుకొన్నారు. ఈ సందర్భంగా జెడ్పీ ఛైర్‌పర్సన్ శోభాస్వాతీరాణి దంపతులు, జిల్లా ఎస్పీ పాలరాజు, ఎంఎల్‌ఏలు నారాయణ స్వామి నాయుడు, కోళ్ల లలిత కుమారి, మీసాల గీత, కెఎ నాయుడు, జెడ్పీ వైస్ ఛైర్మన్ బలగం కృష్ణమూర్తి, మున్సిపల్ ఛైర్మన్ ప్రసాదుల రామకృష్ణ, ఆర్పీ భంజ్ దేవ్, జిల్లా అధికారులు జెసీ-2 నాగేశ్వరరావు, ఆర్డీవో మురళి, జెడ్పీ సీఈవో వెంకటేశ్వరరావు, డీపీవో రమేష్ తదితరులు మంత్రికి శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ డాక్టర్ శోభా స్వాతీరాణి, టీడీపీ నాయకులు గుల్లిపల్లి గణేష్‌కు అధికారులు, నాయకులు, కార్యకర్తలు నుంచి నూతన సంవత్సర శుభాకాంక్షలు వెల్లువెత్తాయి. అభిమానుల రాకతో వీరి నివాసం కోలాహాలంగా మారింది. అదేవిధంగా జిల్లా కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో ఉదయం నుంచి సాయంత్రం వరకు న్యూ ఇయర్ సందడి కనిపించింది. అధిక సంఖ్యలో, ప్రభుత్వఅధికారులు, రాజకీయ నాయకులు, స్వచ్ఛంద సేవా సంస్థల, మీడియా ప్రతినిధులు, పౌరుల నుంచి కలెక్టర్ వివేక్ యాదవ్ ఘనంగా న్యూ ఇయర్ శుభాకాంక్షలు అందుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ తనను కలిసిన ప్రతీ ఒక్కరికీ శుభాకాంక్షలు చెబుతూ వారితో ఒకటి రెండు నిమిషాలు ముచ్చటిస్తూ తన సంతోషాన్ని పంచుకున్నారు. అదేవిధంగా జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ జి పాలరాజుకు జిల్లా పోలీస్ శాఖ అధికారులు, సిబ్బందితో పాటు పౌరులు, అభిమానులు, స్వచ్ఛంద సేవా సంస్థల ప్రతినిధులు, మున్సిపల్ ఛైర్మన్ ప్రసాదుల రామకృష్ణ దంపతులు, కమీషనర్ తదితరులు శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా జిల్లా కలెక్టర్ వివేక్ యాదవ్, జిల్లా ఎస్పీ పాలరాజు తదితరులు జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఆలపాటి గిరిధర్‌ను ప్రత్యేకంగా కలిసి న్యూ ఇయర్ శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా ఎస్పీ, ఇతర పోలీస్ ఉన్నతాధికారులు జిల్లా కలెక్టర్ వివేక్ యాదవ్‌ను కలిసి నూతన సంవత్సర గ్రీటింగ్స్‌ను తెలియచేశారు. ఎంఎల్సీ కోలగట్ల వీరబద్రస్వామి నివాసంలో అభిమానులు, నాయకులు, కార్యకర్తల నడుమ న్యూ ఇయర్ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కోలగట్ల అభిమానుల సమక్షంలో ప్రతీ ఏటలాగే కేక్ కట్ చేసి తన సంతోషాన్ని వారితో పంచుకున్నారు. ఎంఎల్‌ఏ మీసాల గీత నివాసంలో కొత్త ఏడాది సందడి కనిపించింది. అభిమానులు, కార్యకర్తలు, అధికారులు పెద్ద ఎత్తున హాజరై ఎంఎల్‌ఏతో తమ సంతోషాన్ని పంచుకున్నారు. మాజీ మంత్రి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత బొత్స సత్యన్నారాయణ నివాసంలో నూతన వత్సర వేడుకలు ఘనంగా జరిగాయి. ఊహించని స్థాయిలో జిల్లా నలుమూలల నుంచి భారీ సంఖ్యలో అభిమానులు, నాయకులు, ప్రజా ప్రతినిధులు బొత్సను కలిసి తమ శుభాకాంక్షలు తెలిపారు. వైసీపీ ఉత్తరాంధ్ర అధ్యక్షుడు, ఎంఎల్సీ కోలగట్ల వీరబద్ర స్వామి బొత్సను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా వైఎస్సార్ సీపీ సత్య కార్యాలయంలో జరిగిన వేడుకల్లో జిల్లా సమన్వయ కర్త మజ్జి శ్రీనివాస్‌రావుకు ఆ పార్టీ నాయకులు, అభిమానులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని న్యూ ఇయర్ శుభాకాంక్షలు తెలిపి తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అభిమానుల సమక్షంలో చిన్న శ్రీను కేక్ కట్ చేసి సంతోషాన్ని పంచుకున్నారు. అదేవిధంగా పార్వతీపురంలో ఎంఎల్సీ ద్వారపురెడ్డి జగదీశ్, ఎంఎల్‌ఏ బొబ్బిలి చిరంజీవులు నివాసాలతో పాటు ఐటీడీఏ పీవో డాక్టర్ లక్ష్మీశా కార్యాలయంలో నూతన వత్సర వేడుకలు జరిగాయి. అభిమానులు తమ తమ స్థాయికి తగ్గట్టుగా తమ నేతలు, అధికారులకు శుభాకాంక్షలు తెలియచేశారు. అదేవిధంగా కురుపాం ఎంఎల్‌ఏ పుష్ప శ్రీవాణి, వైసీపీ నేత శత్రుచర్ల పరీక్షిత్ రాజు నివాసంలో వేడుకలు ఘనంగా జరిగాయి. అభిమానులు, ఆత్మీయులు నడుమ నేతలిద్దరూ తమ సంతోషాన్ని పంచుకున్నారు. అదేవిధంగా ఎస్‌కోట ఎంఎల్‌ఏ కోళ్ల లలిత కుమారి నివాసంలోను న్యూ ఇయర్ సందడి వాతావరణం కనిపించింది. అభిమానులు, కార్యకర్తలకు ఎంఎల్‌ఏ తమ శుభాకాంక్షలు తెలిపారు. గజపతినగరం ఎంఎల్‌ఏ కెఎ నాయుడు అతడి అభిమానులు, కార్యకర్తలు, ప్రజలతో కలిసి న్యూఇయర్ వేడుకలను ఘనంగా జరుపుకొన్నారు. చీపురుపల్లిలో వైసీపీ జిల్లా అధ్యక్షుడు బెల్లాన చంద్రశేఖర్ తన కార్యకర్తలు, నాయకులు, అభిమానులతో కలిసి నూతన వత్సరం వేడుకల్లో సందడి చేశారు. మాజీ మంత్రి బొత్స సత్యన్నారాయణ కూడా చీపురుపల్లిలో అభిమానుల మధ్య న్యూ ఇయర్ వేడుకలను నిర్వహించి తన సంతోషాన్ని వారితో పంచుకున్నారు. నెల్లిమర్ల ఎంఎల్‌ఏ పతివాడ నారాయణ స్వామి నాయుడు, సాలూరు ఎంఎల్‌ఏ పీడిక రాజన్నదొర, ఎంఎల్సీ గుమ్మడి సంధ్యారాణి, సాలూరు నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఆర్‌పీ భంజ్‌దేవ్‌లు ప్రజలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు మధ్య కొత్త సంవత్సరం వేడుకలను జరుపుకున్నారు. అభిమానుల నుంచి శుభాకాంక్షలు అందుకున్నారు.













జోష్‌లో మద్యం ఏరులై పారించారు

పాలు అమ్మకాల నిల్, మద్యం అమ్మకాలు ఫుల్

ఆరోగ్యం కన్నా అనారోగ్యాన్ని అమ్మేస్తున్నా రాష్ట్ర ప్రభుత్వం

ఇదేక్కడి వ్యవహారమంటూ ప్రభుత్వంపై విమర్శలు

రూ.4.19కోట్ల మద్యం అమ్మకాలు



విశాఖపట్నం క్రైం, మనం న్యూస్: మద్యం మత్తులో నగరం మునిగిపోయింది. ఒకవైపు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలపవద్దు. విదేశి సాంస్కృతిని ప్రోత్సహించవద్దని చెబుతున్నా ప్రభుత్వం విదేశి సాంస్కృతిలో భాగమైన మద్యాన్ని ఏరులైపారించి విమర్శలపాలైంది. మరో వైపు కృత్రిమ పబ్‌లకు అనుమతులు మంజూరు చేసీ సోమ్ములు చేసుకుంది. ఎక్కడైనా ప్రజా శ్రేయస్సు కోసం రాష్ట్ర ప్రభుత్వం పాలన సాగించాలి కాని ప్రజా ఆరోగ్యంతో సంబంధం లేకుండా డబ్బే పరమావదిగా మద్యం అమ్మకాలు రికార్డు స్థాయిలో అమ్మకాలు జరిపారు. ఏకంగా ఎన్నడు లేని విధంగా రూ.4.19 కోట్లు అమ్మకాలు జరిపారు. ఎంతో ఆరోగ్యకరం ఉపయోగకరమైనా పాలు ఇందులో సగం కూడా అమ్ముడు కాలేదు. కాని మద్యం అమ్మకాలు మాత్రం అర్ధరాత్రి ప్రత్యేక అనుమతులతో ఎక్సైజ్ శాఖ అమ్మకాలు జరిపారు. మద్యం సేవించడం హనీకరం అన్నా ఆ హానీకరాన్ని రాత్రి 1గంట వరకు అనుమతులు జరిపారు. మరోవైపు మద్యం సేవించి వాహనాలు నడుపినవారిపై అపరాద రుసుములు విధించి, వాహనాలను సీజ్ చేశారు. ఇది మరో రకమైనా అదాయం. ఒక చేత్తో అన్నం పెట్టి మరో చేత్తో కన్నం పెట్టడమంటే ఇదేనెమో అంటూ టీడీపీ ప్రభుత్వంపై మహిళ సంఘాలతో పాటు, సామన్య ప్రజలు కూడా గుర్రుమంటున్నారు. మరో పక్క ప్రశాంతమైన విశాఖపట్నం బీచ్‌లోని కృత్రిమ పబ్‌లకు అనుమతులు మంజూరు చేసీ బీచ్‌రోడ్డులోని అపార్ట్‌మెంట్‌వాసుల ఆగ్రహానికి అధికారులు కారణమవుతున్నారు. విశాఖ ఉత్సవాలు శబ్దాల నుండి విముక్తి పొందిన అనంతరం వెంటనే ఇటువంటి కార్యక్రమాలకు అనుమతులు మంజూరు చేయడం. అదే విధంగా నిత్యం ఏదో విధంగా కార్యక్రమాలు నిర్వహించడం కారణంగా బీచ్ వాసులు నరకం చూస్తున్నారని పలువురు తెలుపుతున్నారు. ఏదేమైనా విశాఖపట్నం ప్రజలతో పాటు విజయనగరం, శ్రీకాకుళం నుండి కూడా పెద్ద ఎత్తున యువత ఆదివారం రాత్రి బీచ్ రోడ్డుకు చేరుకున్నారు. ఉత్సహాంగా ఉరకలు వేశారు. బాణాసంచా అనుమతించకపోయినా అక్కడక్కడ తారజువ్వలు వెలిగించి ఆనందాల్లో మునిగిపోయారు. మద్యంతో బీచ్ రోడ్డు మరో సముద్రాన్ని తలపించింది. ఎక్కడ చూసీనా మద్యం గ్రూపులే కావడంతో కుటుంభ సమేతంగా వచ్చినవారు ఎక్కువగా వీరి కాణంగా ఇబ్బందులు ఎదుర్కొన్నారు. అయితే తూర్పు ఏసీపీ పకడ్బందిగా ఏర్పాట్లు చేయడంతో బీచ్ రోడ్డులోని ఎటువంటి అవాంచనీయా సంఘటనలు చోటు చేసుకోలేదు. మొత్తంగా 35 బృందాలుతో 638 డ్రంక్ డ్రైవ్ కేసులు నమోదు చేసీ వాహనాలను సీజ్ చేసినట్టు తెలిపారు. వీరి పేరుతో ఏ కంపెనీలో ఉద్యోగాల నిమిత్తం చేరాలంటే మాత్రం పోలీసులు ఇకపై నిరభ్యంతర ధృవీకరణ పత్రం ఇవ్వరని ట్రాఫిక్ ఏసీపీ కింజారపు ప్రభాకర్ తెలిపారు. అయితే ప్రతి ఏడాది నూతన సంవత్సర వేడుకల్లో ఉత్సాహంగా ప్రమాదకరమైనా బైక్ ఫీట్‌లు చేసీన యువత ఈ సారికి మాత్రం మిన్నకుండిపోయారు. ఈ విషయంలో మాత్రం పోలీసుల ప్లాన్ ఫలించింది. ఎక్కడికక్కడ కట్టుదిట్టమైన భద్రతను ఏర్పాటు చేసీ అటువంటి ఫీట్‌లకు చెక్ పెట్టేశారు. మద్యం సేవించి వాహనాలు నడిపినా, పీట్‌లు చేసీన వెంటనే దాడులు నిర్వహించి పూర్తీ స్థాయిలో కట్టడి చేశారనే చెప్పవచ్చు. నగరంలో రెండు చోట్ల రోడ్డు ప్రమాదాలు జరగ్గా, అక్కిరెడ్డిపాలెంలో రౌడీషీటర్ హత్య ఒక మచ్చగా ఏర్పాడ్డాయి. ఎన్ని జాగ్రత్తలు తీసుకున్నా ఈ విధంగా జరగడం దురదృష్టకరమని పోలీసులు పేర్కొన్నారు.

బీచ్‌లో ఉత్సాహం ఉరకలేసింది...

బీచ్ రోడ్డులోని దాదాపు 10 వరకు కృత్రిమ పబ్‌లకు పోలీసులు అనుమతులు మంజూరు చేశారు. దీంతో ఆ ప్రాంతాల్లో చిన్నా, పెద్దా తేడా లేకుండా అందరూ ఉత్సాహంతా కేరింతలు కొట్టారు. సరిగ్గా ఆదివారం అర్ధరాత్రి 12 గంటల అనంతరం ఎవ్వరితో పరిచయం వున్నా లేకున్నా అందరికి ఒకరికొకరు నూతన సంవత్సర శుభకాంక్షలు తెలుపుకున్నారు. కేక్‌లు కట్ చేసీ పుట్టినరోజుల వేడుకల్లా జరుపుకోన్నారు. కోలాహాలం నడుమ ఇటీవలే విశాఖ ఉత్సవాల్లో ఏర్పాటుచేసీన ఆటపరికరాలు కూడా ఆదివారం కొనసాగించడంతో ఉత్సహంగా రైడ్‌లు ఆనందించారు. 1 గంట తరువాత నగరంలో బహిరంగ ప్రదేశాల్లో వున్నా వారందరిని ఇంటికి వెళ్లిపోవాలని పోలీసులు ఆదేశించారు.

అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు



పెదగంట్యాడ ః మనం న్యూస్ : పేద ప్రజలకు రాష్ట్ర ప్రభుత్వం రేషన్ దుఖాణాల ద్వారా అందిస్తున్న సరుకులు సక్రమంగా అందించాలని రాష్ట్ర ఫుడ్ కమీషన్ సభ్యులు ఎల్‌బి వెంకటరావు తెలిపారు. కార్యక్రమంలో భాగంగా సోమవారం పెదగంట్యాడ మండలం గొడ్డివాని పాలెంలో ఉన్న పలు రేషన్ దుఖాణాలను తనిఖీ చేసారు. కమీషన్ సభ్యుల వెంట సర్కిల్3 ఎఎస్ఒ భీంశంకర్ పాల్గోన్నారు. ఈ సందర్భంగా కమీషన్ సభ్యులు వెంకటరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కట్టుదిట్టంగా రేషన్ దుఖాణాలను అమలు చేస్తుందని, సరుకు సక్రమంగా ఉండాలని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని దుఖాణాల్లో తనిఖీలు జరుగుతున్నాయని తెలిపారు.

భారత దేశ ప్రజలు సుభిక్షంగా ఉండాలి : మంత్రి రాజశేఖర్

పెదగంట్యాడ ః మనం న్యూస్ : సూతన ఆంగ్ల సంవత్సరం 2018లో దేశ ప్రజలు సుభిక్షంగా ఉండాలని గాజువాక కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు మంత్రి రాజశేఖర్ తెలిపారు. కార్యక్రమంలో భాగంగా సోమవారం నడుపూరులో గల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గోన్న బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఉరుకూటి అప్పల నాయుడు తదితరులు మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ పేదల పార్టీ అని తెలిపారు. పేద బడుగు బలహీన వర్గాలకు చేయూతనిచ్చిన ఏకైక పార్టీ కాంగ్రెసేనని తెలిపారు. 2018 సంవత్సరంలో కాంగ్రెస్ పార్టీకి మంచిరోజులు వస్తున్నాయని తెలిపారు. కార్యకర్తలు ఐకమత్యంగా ఉండి వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ ఘన విజయం సాధించేందుకు కృషి చెయ్యాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జెర్రిపోతుల ముత్యాలు, నీరుకొండ రామచంద్రరావు, మంత్రి మూర్తి, మంత్రి శంకర్ నారాయణ, త్రిమూర్తులు తదితరులు పాల్గోన్నారు



మొదటి రోజే హత్య

విశాఖపట్నం క్రైం, మనం న్యూస్: 2018వ సంవత్సరం నగరంలో ఒక హత్యతో ప్రారంభమయింది. మద్యం ఒక ఈ హత్యకు కారణమయింది. ఎవ్వరెలా పోయినా పర్వాలేదు, ప్రభుత్వానికి మాత్రం ఆదాయమే ప్రధాన వనరులుగా మార్చుకొని మద్యాన్ని డిసెంబర్ 31 రాత్రి 1గంట వరకు అమ్మకాలు జరిపారు. ఈ క్రమంలో కొన్ని చోట్ల చిన్న పాటి రోడ్డు ప్రమాదాలు చోటుచేసుకున్నా గాజువాక పోలీస్‌స్టేషన్ పరిధిలో మాత్రం సరిగ్గా కొత్త సంవత్సరంలోకి అడుగుపెట్టిన మరు క్షణం రౌడీషీటర్ హత్యకు గురయ్యాడు. పోలీసులు ఎన్ని ముందస్తు చర్యలు తీసుకున్నా మద్యం ఏరులైపారడంతో మద్యం మత్తు ఒక హత్యకు కారణమయింది. ఎక్సైజ్ విభాగానికి కూడా జిల్లా, సిటీ పరిధిలోని రూ.4.19 కోట్లు ఆధాయం సమకూర్చుకుంది. దీనికి సంబంధించి గాజువాక సీఐ ఇమ్మాన్యుయెల్ రాజు తెలిపిన వివరాలు...అక్కిరెడ్డిపాలెంలో నివాసముంటున్న రౌడీషీటర్ ఎస్‌కె.కుమార్ ఆదివారం రాత్రి 12 గంటల సమయంలో అక్కిరెడ్డిపాలెం సమీపంలో మద్యం సేవించి వాహనం నడుపుతూ పోలీసులకు పట్టుబడ్డాడు. ఈ క్రమంలో అతని వాహనాన్ని పోలీసులు సీజ్ చేశారు. అనంతరం తన స్నేహితుడు ఎస్‌కె.రహీంను పిలిచాడు. ఇద్దరు కలిసి అక్కిరెడ్డిపాలెం మల్లమ్మ ఆలయం వద్దకు చేరకున్నా సమయంలో ఇద్దరి మధ్య చిన్నపాటి వివాదం చెలరేగింది. ఈ క్రమంలో అతని స్నేహితులైన రోహిత్, ప్రసాద్, రాజ్‌కుమార్‌లు వివాదం జరగుతున్న ప్రదేశానికి చేరుకున్నారు. అప్పటికే పూటుగా మద్యం సేవించివున్నా అందరు స్నేహితులు తోసుకున్నారు. ఈ క్రమంలో రోహిత్‌కు, ఎస్‌కె.కుమార్‌కు గాయాలయ్యాయి. రాళ్ళతో కొట్టుకున్నట్టు ప్రత్యక్ష సాక్ష్యులు ద్వారా పోలీసులు తెలుసుకున్నారు. అయితే ఆసుపత్రికి చేరిన కొన్ని గంటల వ్యవధిలోనే రౌడీషీటర్ కెఎస్.కుమార్ మృతిచెందాడు. ఈ క్రమంలో సంఘటన స్థలానికి వెళ్లిన పోలీసులు ఆదారాలు సేకరించారు. పరారయిన స్నేహితుల వివరాలు సేకరించారు. వారి నేరచరిత్ర కలిగినవారా లేదా అనే విషయాన్ని పరిశీలిస్తున్నారు. కొన్ని సంవత్సరాలుగా తరుచూ ఆర్థిక నేరాలు, బెదిరింపులు సెటిల్‌మెంట్లలో చేస్తుండటంతో సెప్టెంబర్ నెలలోని హత్యగావించబడిన మృతుడు కెఎస్.కుమార్‌పై గాజువాక పోలీస్‌స్టేషన్లో రౌడీషీట్ తెరిచారు. నగరంలో వివిధ పోలీస్‌స్టేషన్ల పరిధిలో ఈ మేరకు కేసులు నమోదయ్యాయి. పరారయిన స్నేహితుల గురించి పోలీసులు గాలిస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కేజీహెచ్‌కు తరలించారు. కేసు నమోదు చేసీ దర్యాప్తు చేస్తున్నామని, త్వరలో నిందితులను పట్టుకుంటామని తెలిపారు.

ఘనంగా న్యూఇయర్ వేడుకలు

మనంన్యూస్,ఎల్ఎన్‌పేట : మండలంలోని నూతన సంవత్సర వేడుకలను ప్రజలు ఉత్సాహంగా జరుపుకున్నారు. ఆదివారం రాత్రి మహిళలు ఇళ్ల ముంగిట రంగవల్లులు వేశారు. ఆదివారం అర్ధరాత్రి పలు కూడళ్ల వద్ద యువత కేక్ కట్ చేసి నూతన సంవత్సరానికి ఆహ్వానం పలికారు. సోమవారం ఉదయం అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ అధికారులు ఒ బిజీగా కనిపించారు. జడ్పిటిసి,ఎంపిపి స్వగృహంలో కోలాహలం కనిపించింది. ఎంపిపి ఒమ్మి క్రిష్ణవేణి,జడ్పిటిసి వెలమల సుగుణ, ప్రతినిధులు

ఆనందరావు,గోవిందరావులకు శుభాకాంక్షలు తెలిపేందుకు మండల నాయకులు,కార్యకర్తలు,అధికారులు తరలివచ్చారు.

ఉత్సాహంగా నూతన సంవత్సర వేడుకలు

మనంన్యూస్,హిరమండలం/పాతపట్నం,కొత్తూరు : పాతపట్నం నియోజకవర్గంలో సోమవారం నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి. పాతపట్నం,కొత్తూరు.మెళియాపుట్టి,హిరమండలం,ఎల్ఎన్‌పేట మండలాల్లో నూతన సంవత్సరానికి ఆహ్వానం పలుకుతూ ఆదివారం అర్ధరాత్రి నుంచే న్యూఇయర్ వేడుకలు ప్రారంభమయ్యాయి. s నియోజకవర్గంలోని అన్ని అన్ని మండలాల నుంచి టీడీపీ శ్రేణులు తరలివచ్చి ఎమ్మెల్యేకు పుష్పగుచ్చాలు ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు.

నేటి నుంచి జన్మభూమి గ్రామసభలు

మనంన్యూస్,హిరమండలం : మండలంలోని మంగళవారం నుంచి జన్మభూమిమావూరు గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో రామస్వామి తెలిపారు. ఈ నెల 2నుంచి 11వరకు గ్రామసభలు నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు.

.ఎల్ఎన్‌పేట : మండలంలోని 19 పంచాయితీ గ్రామాల్లో మంగళవారం నుంచి జన్మభూమిమావూరు గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో సిహెచ్ మోహన్‌ప్రసాద్ తెలిపారు. ఈ నెల రెండు నుంచి 11 వరకు గ్రామసభలు నిర్వహించనున్నట్లు తెలిపారు.

చంద్రన్న సంక్రాంతి కానుకల పంపిణీ



చంద్రన్న సంక్రాంతి కానుకలను ఇస్తున్న ఎమ్మెల్యే

(కవిటి,మనం(ప్రతినిధి): కవిటి మండలంలోని గొర్లెపాడు గ్రామంలో చంద్రన్న సంక్రాంతి కానుకులు స్థానిక ఎమ్మెల్యే శ్రీ బెందాళం.అశోక్ బాబు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో బెందాళం.ప్రకాష్,జడ్పీ.టి.సి. బెందాళం.రమేష్,సదానందరౌళో, బాసుదేవ్ రౌళో పాల్గొన్నారు.

సర్పంచ్ జయలక్ష్మికి, ఎంపిటిసి సాయికుమార్‌కు శుభాకాంక్షలు



సర్పంచ్‌కి, ఎంపిటిసికి శుభాకాంక్షలు తెలుపుతున్న నాయకులు

మనం ప్రతినిధి, పొందూరు): మండల కేంద్రం అవరణలో మెజర్ పంచాయితి చెందిన కోరుకొండ జయలక్ష్మికి, ఎంపిటిసి సాయికుమార్‌కు తమ నివాసం వద్ద మండల నాయకులు అధికారులు ఉపాధ్యలు, ప్రజాసంఘులు, పొందూరు మేజర్ పంచాయితీ చెందిన సర్పంచ్ కోరుకొండ జయలక్ష్మీ మాట్లాడుతు పొందూరు పంచాయితీ అభివృద్ధికి నిరంతరం అభివృద్ధి కోరకు పనిచేస్తామని తేలియజేసారు. ఈ కార్యక్రమంలో తన నివాసం వద్ద పండగా వతవరణంచోటు చేసుకుంది.

పేదలకు ఇల్లు పట్టాలు మంజూరుకు స్థల పరిశీలన



స్థలాన్ని పరిశీలిస్తున్న తహశీల్దార్

(జలుమూరు, మనం ప్రతినిధి): మండలం రాణ గ్రామ పంచాయతీలో గల ఇల్లు లేని నిరుపేదలకు పట్టాలు మంజూరు చేసేందుకు సర్వే నంబర్ 147 లో గల 1.80 సెంట్లు స్థలాన్ని తాసిల్దార్ ప్రవల్లిక ప్రియ సోమవారం పరిశీలించారు. ఇళ్లలేని నిరుపేదలకు ఈ స్థలాన్ని కేటాయించేందుకు స్థలం పరిశీలించినట్లు ఆమె తెలిపారు. గ్రామాలలో ప్రభుత్వ భూములను గుర్తించి అర్హత గల వారికి ఇల్లు పట్టాలు మంజూరు చేయనున్నట్లు ఆమె తెలియజేశారు. ఆమెతోపాటు రెవెన్యూ పరిశీలకులు ఆర్ త్యాగరాజు, సర్వేయర్ చిన్న పన్న, రెవెన్యూ కార్యదర్శి అర్జునరావు, సర్పంచ్ ప్రతినిధి తర్ర పార్థివ రావు ఉన్నారు.

కార్మిక సమస్యల పరిష్కారానికి కృషి

- ఇయూ జోనల్ ఛీప్ అడ్వైజర్ ఎస్. అప్పారావు

- కార్మికుల సమక్షంలో నూతన సంవత్సర వేడుకలు

(మనం, ప్రతినిధి శ్రీకాకుళం) కార్మికుల సమస్యల పరిష్కారానికి తనవంతు బాధ్యతగా యాజమాన్యంతో చర్చించి కృసిచేస్తానని ఎంపా ్లయిస్ యూనియన్ జోనల్ ఛీప్ అడ్వైజర్ యస్. అప్పారావు స్పష్టంచేసారు. సోమవారం స్థానిక ఆర్టీసీ కాంప్లెక్స్ సమీపంలోగల ఎంప్లాయిస్ యూని యన్ కార్యాలయంలో కార్మికుల సమక్షంలో జరిగిన నూతన సంవత్సర వేడుకల్లో పాల్గొన్నారుఇయూ జోనల్ జాయింట్ సెక్రటరీ ఎం. హటకేశం, నెక్‌రీజియన్ గౌరవ అధ్యక్షులు ఎస్ఎస్.ఆర్. శర్మ రీజియ న్ ఛీఫ్ అడ్వైజర్ కొర్లాం గణేశ్వరరావు ఆధ్వర్యంలో



కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు

జరిగిన నూతన సంవత్సర వేడుకల కేక్‌ను కట్‌చేసి కార్మికులకు, నాయకులకు , అభిమానులకు పంచిపె ట్టారు. ఈ సందర్భంగా ఎస్. అప్పారావు మాటా ్లడుతూ నూతన సంవత్సరంలో ఆర్టీసీ సంస్థ పరిర క్షణతోపాటు యూనియన్‌ను మరింత బలోపేతం చే యాలని ఆదిశగా కార్మికులు, నాయకులు పనిచేయా లని పిలుపునిచ్చారు.

ముందుగా ఆర్టీసీ డిప్యూటీ సీటీఎం కుప్పిలి శ్రీనివాసరావును ఎంప్లాయిస్ యూనియన్ నాయకు లు మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కార్మికులకు సంబంధం చిన పలు సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్ట లని డిప్యూటీ సీటీఎం తో నాయకులు చర్చించారు. అదే విధంగా 1,2 డిపో మేనేజర్లను మర్యాద పూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాం క్షలు అందజేసి అభినంద నలు తెలిపారు.

ఈ కార్య క్రమంలో శ్రీకాకుళం 1,2 డిపోకు చెందిన అధ్యక్ష, కార్యదర్శులు జి.త్రినాద్, ఎస్.వి.రమణ, కె. బాబు రావు, డివిజనల్ అధ్యక్ష కార్యదర్శులు పి. రమేష్, శంకరరావు, లలితకుమారి తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి కృషి



నూతన సంవత్సర వేడుకల్లో యూటీఎఫ్ బృందం

(మనం ప్రతినిధి శ్రీకాకుళం)ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి కృషిచేయాలని యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి గొంటి గిరిధర్ కోరారు. నూతన సంవత్సరం తొలిరోజున జిల్లా కలెక్టర్ కె. ధనంజయరెడ్డిని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు అందజేసారు. జిల్లాలో నెలకొన్న పలు ఉపాధ్యాయ సమస్యలతోపాటు విద్యారంగ

- యూటీఎఫ్ ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు

సమస్యలు పరిష్కారానికి చొరవ చూపాలని జిల్లా కలెక్టర్‌ను యూటీఎఫ్ ప్రతినిధి బృందం కోరారు. అదే విధంగా జేసి కెవి.ఎన్.చక్రధరబాబు, జేసి 2 రజనీకాంతారావులు ఐటీడీఏఈ పీఓ శివశంకర్, జడ్పీసిఈఓ నగేష్, ఆర్‌విఎం పీఓ త్రినాద్ తో పాటు డిఇఓ ఎం. సాయిరాంను డిప్యూటి డిఇఓ ఎ. ప్రభాకరరావు, జిల్లా ఖజానా శాఖ డిప్యూటీ డైరక్టర్ నిర్మలను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు అందజేసారు.

అదే విధంగా రూరల్ మండలం అదపాక జడ్పీహెచ్‌స్కూల్‌కు యూటీఎఫ్ ప్రతినిధి బృందం హాజరై విద్యార్థులు, ఉపాధ్యాయులు సమక్షంలోనూతన సంవత్సర వేడుకలు జరుపుకున్నారు. హెచ్ఎం వి. సత్యన్నారాయణ



జిల్లా ట్రెజరీ డిప్యూటీ డైరక్టర్‌కి ఉపాధ్యాయ డైరీ అందజేస్తున్న యూటిఎఫ్ బృందం

ఆధ్వర్యంలో జరిగిన నూతన సంవత్సర వేడుకలు కేక్‌ను కట్‌చేసి విద్యార్థిని విద్యార్థులకు పంపిణీచేసారు. ఈ కార్యక్రమంలో రాజేంద్ర ప్రసాద్, విజయకుమారి, వెంకటరావు, జోగారావు, తదితరులు యూటీఎఫ్ ప్రతినిధి బృందం అభినందనలు తెలిపిన వారిలో ఉన్నారు.

వృద్ధులు, వితంతువులకు చీరల పంపిణీ అభినందనీయం

పాయకరావుపేట మనం న్యూస్:మాట చెప్పేవా రుకంటే సహాయం చేసే వారే మిన్న అని అలాగే నియోజకవర్గ ప్రజలకు నూతన సంవత్సరం అందరికి బాగుంటుందని జిల్లా మాజీ గ్రంథాలయ చెర్మన్ తోట నగేష్ తెలిపారు. ఈ మేరకు తమ అభిమానులు తోట నగేష్ నివాసం వద్ద ఏర్పాటు చేసిన నూతన సంవత్సర వేడుకలలో ఆయన పాల్గొన్నారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ నూతన సంవత్సరం అందరికి మంచే జరగాలని కోరుకుంటున్నానని ధనవంతుడు పేదవా రిని ఆదుకొని అండగా వున్నపుడే అందరూ అభివృద్ధి చెందుతారని పేర్కొన్నారు. తద్వారా తమ అభిమాను లు ఆధ్వర్యంలో సుమారు 200 మంది వృద్ధులు,



వితంతువులకు చీరల పంపిణీ చేయడం ఎంతో ఆనందకరంగా వుందని అలాగే ముస్లిం పిల్లలు 30 మందికి నిత్య అవసర వస్తువులు, బట్టలు పంపిణీ చేయడం వల్ల అందరిని కలుపుగొని పోయే మనస్త త్వం ఏర్పడుతుందని తమ అభిమానులక ఎపుడు కృతజ్ఞుడనే ఉంటానని తెలిపారు. అలాగే డ్క్రా గ్రూ ప్ మహిళల ద్వారా తూర్పుగోదావరి జిల్లా రౌతుల పూడి మండలానికి చెందిన ఎం.ఎల్.సి.అంగలూరి లక్ష్మి శివకుమారి, తోట నగేష్‌కు తన నివాసం నందు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ఇంజరపు సూరిబాబు, పెంకే శ్రీను, గారా చంటి, ఐ.ఎన్.మూర్తి, ఎం.నాగరాజు, కువ్వల కుమార్, గారా విజయ్, గారా చిన్న రమాకుమారి, ముస్లిం నాయకులు, షుగర్ ఫ్యాక్టరీ ఎం.డి. నాయుడు, డక్కన్ ఫ్యాక్టరీ యాజమాన్యం పాల్గొన్నారు.

ఏపీటీఎఫ్ క్యాలెండరుతో ఉపాధ్యాయులకు ప్రయోజనం

గూడెంకొత్తవీధి, జనవరి 1, మనంన్యూస్: ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయుల సమాఖ్య(ఏపీటీఎఫ్) క్యాలెండరులో విషయాలు ఉపాధ్యాయులకు ప్ర యోజనకరంగా ఉన్నాయని మండల విద్యాశాఖ అధికారి చెల్లయ్య తెలిపారు. సోమవారం జీకేవీధి లో ఏపీటీఎఫ్ క్యాలెండరును ఆయన ఆవిష్కరించా రు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉపాధ్యాయుల కు సంబంధించిన పనిరోజులు, సెలవులు, జీఓలు అన్ని ఇందులో పొందుపరిచారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీటీఎఫ్ మండల అధ్యక్షుడు రెడ్డి వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి పి. రామక్రిష్ణ, గౌరవ అధ్యక్షుడు పుష్ప రాజు, ఉపాధ్యాయులు దొండ వెంకటకోశే శ్వర రావు, లక్ష్మణ్, సురేష్, దారబాబు, నాడేల రవి, జోత్స్న, అనిత, రాధ, లలిత తదితరులు పాల్గొన్నారు.



జీకేవీధిలో ఏపీటీఎఫ్ క్యాలెండరుని ఆవిష్కరిస్తున్న ఎంఈఓ, ఉపాధ్యాయులు

నూతన సంవత్సరంలో ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలి : ఎమ్మెల్యే

పాయకరావుపేట మనం న్యూస్: నూతన సంవత్సరం అందరికి మంచే జరగాలని నియోజకవర్గ శాసనసభ్యురాలు వంగలపూడి అనిత పేర్కొన్నారు. ఈ మేరకు స్థానిక పాండురంగస్వామి దేవస్థానంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి నూతన సంవత్సరం అందరికీ మంచి జరగాలని తెలిపారు. తద్వారా పార్టీ కార్యాలయం వద్ద మండల పార్టీ అధ్యక్షులు పెదిరెడ్డి చిట్టిబాబు ఆధ్వర్యంలో ఎర్పాటు చేసిన నూతన సంవత్సర వేడుకలలో ఎం.ఎల్.ఎ అనిత పాల్గొని కేక్ కట్ చేసి అభిమానులకు పార్టీ నాయకులు మరియు కార్యకర్తలకు తినిపించారు. ఈ వేడుకలలో పార్టీ పలువురు ముఖ్య నేతలు అభిమానులు జిల్లా మాజీ గ్రంధాలయ చెర్మన్ తోట నగేష్ తదితరులు ఎం.ఎల్.ఎ అనితకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుల మజ్జూరి నారాయణరావు, రమాకుమారి, పద్దు, జిల్లా ఎస్.సి.సెల్ ప్రధాన కార్యదర్శి విలియమ్ కేరి పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



మహిళలను వేధిస్తే ఉరుకొనేది లేదు : ఎమ్మెల్యే

పాయకరావుపేట మనం న్యూస్: నియోజకవర్గంలో ఉన్న మహిళలను వేధిస్తే చూస్తూ వురుకొనేది లేదని ఎం.ఎల్.ఎ అనిత పేర్కొన్నారు. ఈ మేరకు మండలానికి చెందిన మాసయ్యపేట అంగన్‌వాడీ టీచర్ రోకలి కనకారత్నం తన భర్త కట్నం కోసం వేధిస్తున్నాడని రోజూ త్రాగి వచ్చి తనను కొడుతున్నాడని అసభ్యకరమెన తిట్లు తిడుతూ అంగన్ వాడీ కేంద్రంకు వచ్చి చిన్న పిల్లలకు ఇచ్చిన గుడ్లును, వంటసామాగ్రిని నాశనం చేసాడని ఎం.ఎల్.అనిత ముందు బోరున విలపించారు. స్పందించిన ఎం.ఎల్.ఎ అనిత ఎస్.ఐ రామకృష్ణని పిలిచి వెంటనే కనకారత్నం భర్తను అదుపులోనికి తీసుకోవాలని ఆదేశించారు.



కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు



పాయకరావుపేట మనం న్యూస్: కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద నాయకులు జగతా శ్రీను అధ్వర్యంలో కేకు కటింగ్ చేసి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు చిక్కాల శ్రీను, జగతా శ్రీను, మాజీ మంత్రి బాలరాజును లసి శుభాకాంక్షలు తెలిజేసారు.అదే విధంగా పలువురు, కాంగ్రెస్ పార్టీ అభిమానులు జగతా శ్రీనును కలసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అభిమానులు, కార్యకర్తలు కంచర్ల రాజబాబు తదితరులు పాల్గొన్నారు.

తేదేపా శ్రేణులు న్యూ ఇయర్ వేడుకలు

మక్కువ, మనం న్యూస్: మండలంలోని ఎ వెంకంపేట గ్రామంలో సోమవారం ఎంపీపీ పెంట తిరుపతిరావు ఆద్వర్యంలో తెలుగు దేశం పార్టీ కార్యకర్తలు, నాయకులు న్యూ ఇయర్ వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. కేక్ కట్ చేసి సంతోషాన్ని పంచుకున్నారు. ఈ సందర్భంగా అభిమానులంతా ఎంపీపీ తమ శుభాకాంక్షలు తెలిపారు. ఎంపీపీ మాట్లాడుతూ కొత్త ఏడాదిలో మండల ప్రజలంతా సుఖ సంతోషాలతో జీవించాలని ఆకాంక్షిస్తూ వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జి రామారావు, చొక్కాపు బుచ్చి నాయుడు, పిహెచ్‌సీ ఛైర్మన్ పోలినాయుడు, బొంగు వాసు నాయుడు, తెల్లిగడ్డ ఛైర్మన్ తదితరులు పాల్గొన్నారు.

డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు

గుర్ల, మనం న్యూస్: న్యూ ఇయర్ వేడుకల్లో భాగంగా నిర్వహించిన ప్రత్యేక డ్రైవ్‌లో మద్యం సేవించి వాహనాలను నడిపిన ఐదుగురుపైన కేసులు నమోదు చేసినట్టు ఎస్సై రవి తెలిపారు. వాహనాల తనిఖీల్లో భాగంగా మద్యం సేవించడంతో పాటు మైనర్లు వాహనాలు నడపం, వాహన అనుమతి పత్రాలను లేని వారిని గుర్తించి ఈ కేసులు నమోదు చేశామన్నారు.

ఈ సందర్భంగా కొంతమందికి అవగాహన కల్పించామన్నారు.

వేడుకల్లో 25 కేసులు నమోదు

నెల్లిమర్ల, మనం న్యూస్: నూతన సంవత్సర వేడుకల్లో చేపట్టిన ప్రత్యేక డ్రైవ్ ద్వారా డ్రంక్ అండ్ డ్రైవ్, బహిరంగంగా మద్యం సేవించడం, ట్రిపుల్ డ్రైవింగ్, మైనర్ డ్రైవింగ్ కింద 25 కేసులు నమోదు చేయడం జరిగిందని ఎస్సై ఉపేంద్ర తెలిపారు. ఈ కేసుల్లో పట్టుబడ్డ 25 వాహనాలను సీజ్ చేశామని, వారిని కోర్టులో హాజరుపరచడం జరుగుతుందన్నారు. అలాగే సోమవారం కూడా గస్తీను కొనసాగిస్తామని, నిబంధనలు అతిక్రమించిన వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

అగ్ని బాధితులకు వస్త్రాల పంపిణీ

నెల్లిమర్ల, మనం న్యూస్: ధామస్ పేట అగ్ని ప్రమాద బాధితులకు అండగా ఉంటామని వైఎస్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త పెనుమత్స సురేష్ బాబు అన్నారు. సోమవారం అగ్ని ప్రమాద బాధితులను ఆయన పరామర్శించారు. ఈ సందర్భంగా వారికి దుప్పట్లు, వస్త్రాలు పంపిణీ చేశారు. మిల్లు యాజమాన్యంతో మాట్లాడి బాధితులకు న్యాయం జరిగేలా చేస్తామన్నా రు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు జానా ప్రసాద్, జొన్నాడ సత్య నారాయణ తదితరులు పాల్గొన్నారు.

జన్మభూమిని విజయవంతం చేయాలి

గరివిడి, మనం న్యూస్: నేటి నుంచి జరగనున్న ఐదో విడత జన్మభూమి సభలను విజయవంతం చేయాలని అందుకు హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు తమ వంతు సహాకారాన్ని స్థానికంగా అందించాలని ఎంఈవో పి రామారావు సూచించారు. సోమవారం గరివిడి మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ జన్మభూమి కార్యక్రమాల వివరాలను వారికి తెలియ చేశారు. విద్యా శాఖ తరుపున జన్మభూమిలో క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహణకు అవసరమైన సహాయ సహాకారాలను అందించాలని కోరారు. జన్మభూమి ఉద్దేశ్యాలను ప్రజలకు తెలియచేసే విధం గా కార్యక్రమాల రూపకల్పన ఉండాలని సూచించారు.

ఘనంగా న్యూ ఇయర్ వేడుకలు

గుర్ల, మనం న్యూస్: మండల కేంద్రం గుర్ల మండల పరిషత్ కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి. ఎంపీపీ జమ్ము సత్యం, జెడ్‌పీటీసీ పద్మిని తదితరులు ఆద్వంర్యంలో జరిగిన వేడుకల్లో పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొని తమ నేతలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ వేడుకల్లో మండల పార్టీ అధ్యక్షుడు వెన్ను సన్యాసినాయుడు, నాయకులు కిరణ్‌కుమార్, సంచాన సన్యాసినాయుడు, చనుమల్లు మహేశ్వరరావు. తదితరులు పాల్గొన్నారు.

ప్రాధమిక ఆరోగ్య ఉపకేంద్రం ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే



కవిటి.మనంప్రతినిధి: కవిటి మండలం బెలగాం పిహెచ్‌సి పరిధిలో గల గొర్లెపాడు గ్రామంలో ప్రాధమిక ఆరోగ్య ఉపకేంద్రం స్థానిక ఎమ్మెల్యే ఆశోక్ బాబు ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో బెందాళం.ప్రకాష్, జడ్పీ.టి.సి.బెందాళం.రమేష్,వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి జన్మభూమి కార్యక్రమం

గూడెంకొత్తవీధి, జనవరి 1, మనంన్యూస్: ఈనెల 2 నుంచి జన్మభూమి కార్యక్రమం నిర్వహిసుస్తన్నామని తెలిపారు. తొలిరోజు 2న పెదవలస, మొండిగెడ్డ, 3న లకవరపుపేట, దేవరాపల్లి, 4న సంకాడ, వంచుల, 5న గాలికొండ, దామనాపల్లి, 6న ఏ.దారకొండ, జర్రెల, 7న రింతాడ, 8న దుప్పులవాడ, దారకొండ, 9న సీలేరు, గుమ్మిరేవుల, 10న గూడెంకొత్తవీధి పంచాయతీలలో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. వ్యక్తిగత, గ్రామానికి సంబందించిన సమస్యలను ఈ కార్యక్రమంలో దరఖాస్తు చేస్తే పరిష్కరించేందుకు వీలుంటుందని తెలిపారు. దీనిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

ఆర్.ఐ.ఎన్.ఎల్ 2018 నూతన సంవత్సర క్యాలెండరు ఆవిష్కరణ

ఉక్కునగరం, మనం న్యూస్ : రాష్ట్రీయ ఇస్పాత్ నిగమ్ లిమిటెడ్(ఆర్.ఐ.ఎన్.ఎల్-విశాఖ ఉక్కు) 2018 నూతన సంవత్సర క్యాలెండరు ను ఉక్కు యాజమాన్యం సోమవారం ఆవిష్కరించింది. ఈ సందర్భంగా సి.ఎం.డి మధుసూదన్ మాట్లాడుతూ విశాఖ ఉక్కు కర్మాగారం ఉక్కు ఉత్పత్తి ప్రగతిలో దూసుకుపోతున్నది, ఉద్యోగులు, అధికారుల సమిష్టి కషితో ఉక్కు ఉత్పత్తి సాధ్యమవుతుందన్నారు. ఈ సందర్భంగా ఉక్కు ఉద్యోగులకు , అధికారులకు సి.ఎం.డి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉక్కు డైరెక్టర్లు పి.సి.మహాపాత్రో, పి.రాయ్ చౌదరి, కె.సి.దాస్,వి.వి.వేణుగోపాల్ రావు, పి.కె.రథ్, తదితరులు పాల్గొన్నారు.

నేడు జన్మభూమి – మావూరు ప్రారంభం

భీమునిపట్నం, మనం న్యూస్: భీమిలి నియోజక వర్గంలో మండల స్థాయిలో 5 వ విడత జన్మభూమి - మావూరు కార్యక్రమాన్ని నేడు కాపులుప్పాడ, చేపలుప్పాడలో నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఓ కె.హరి ప్రసాద రావు తెలియచేసారు. కాపులుప్పాడ గ్రామ పంచాయతీ దగ్గర గల కల్యాణ మండపం నందు ఉదయం 9.30 నుండి మధ్యాహ్నం 1.30 వరకు జరుగు కార్యక్రమానికి ఎంపిడిఓ టీం హెడ్ గా ఉంటారని, గ్రామ పంచాయతీ కార్యాలయంలో జరుగు కార్యక్రమానికి మండల తహసిల్దార్ టీమ్ హెడ్ గా ఉంటారని తెలియ చేసారు. సమస్యలపై వచ్చిన అర్జీలను, రేషను కార్డుల కొరకు, వ ద్ధాప్య పెన్షన్లు, ఇంటి కొరకు దరఖాస్తులు స్వీకరిస్తామని తెలియచేసారు.

రానున్న రోజుల్లో జగన్ ముఖ్యమంత్రి కావడం ఖాయం

అచ్యుతాపురం, మనం న్యూస్ : రానున్న ఎన్నికల్లో వైఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం, జగన్ ముఖ్యమంత్రి కావడం ఖాయమని ఆపార్టీ జిల్లా నాయకుడు ప్రగడ నాగేశ్వరరావు అన్నారు. సోమవారం తన స్వగృహంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రస్తుత అధికార తెలుగుదేశం పార్టీపై ప్రజల్లో తీవ్ర అసంతృప్తి కనిపిస్తుందని అన్నారు. ప్రభుత్వ వైఫల్యాలను కార్యకర్తలు ప్రజల్లోకి తీసుకువెడితే అధికారంలోకి రావడం ఖాయమని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు భీముని వెంకటేశ్వరరావు, గంగిరెడ్డి రాము, బొద్దపు ఎర్రయ్యదొర, కొరుప్రోలు చిన్నారావు, ప్రగడ చిన నాగేశ్వరరావు, శెట్టి కొండలరావు తదితరులు పాల్గొన్నారు.

పొందూరు ఎంపిపికి శుభకాంక్షలు వెల్లువ

(మనం ప్రతినిధి, పొందూరు): జనవరి 1 న నూతన సంవత్సర శుభకాంక్షలు వెల్లువ పొందూరు ఎంపిపి సువ్వరీ దివ్యకు మరిము ఎంపిపి భర్త సువ్వరీ గాంధీకె పొందూరు మండల అధికారులు, ఆనదికారులు, ప్రజాప్రతినిధులు మరిము మండల వైసిపి కార్యకర్తలు తన నివాసం వద్ద శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ సందర్భంగా వైఎస్ఆర్‌పి పార్టీ నాయుకులు సువ్వరీ గాంధీ మాట్లాడుతూ మండల ప్రదానికంత 2018 లో ప్రజానియ అదారు బాగండలని అదేవిధంగా రైతంగా కష్టలు తిరే రోజులు దగ్గరలో వస్తాన్నయని మాపార్టీ పీఠం తగ్గంచుకుంటుదన్ని అదేవిధంగా మా జగన్నని సిఎం అవుతరుని ప్రజలు వైసిపి కి పట్టం కడతరాన్ని.ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు ఎంపిపిలు మండల వైఎస్ఆర్‌సిపి కార్యకర్తలు పాల్గున్నారు.

తెలంగాణ కాలాపానీ అని పిలిచే జైలు ఏది?

1. తూర్పు దేశాల్లో విప్లవ ప్రతీక అని ఎంఎన్ రాయ్‌ని ప్రశంసించిందెవరు?
1) స్టాలిన్ 2) లెనిన్
3) మావోత్సేటుంగ్ 4) చౌఎన్‌లై
2. రాజకీయాల్లో జోక్యం కల్పించుకున్న తొలి సిక్కు మత గురువు ఎవరు?
1) గురు తేజ్‌బహదూర్
2) గురు అంగద్ 3) గురు అర్జున్‌సింగ్
4) గురు గోవింద్‌సింగ్
3. కిందివాటిలో సరైన జత ఏది?
1) సర్ విలియం స్లీమన్ - థగ్గులను అణిచివేశాడు
2) కాంప్‌బెల్ - పాలెగాళ్లను అణిచివేశాడు
3) సర్ థామస్ హిస్లాప్ - పిండారులను అణిచి వేశాడు
4) పైవన్నీ సరైనవే
4. కలకత్తాలో టెలిఫోన్ ఎక్స్ఛేంజ్‌ను వైస్రాయ్ రిప్పన్ కాలంలో ఏ సంవత్సరంలో స్థాపించారు?
1) 1881 2) 1882
3) 1883 4) 1884
5. ఆర్కాట్‌ను రాబర్ట్ క్లైవ్ ఏ సంవత్సరంలో ఆక్రమించాడు?
1) 1752 2) 1754
3) 1756 4) 1757
6. గ్రంథాలయ గాంధీ అని ఎవరిని పిలిచేవారు?
1) బసవరాజు అప్పారావు
2) వెలగా వెంకటప్పయ్య
3) రావిచెట్టు రంగారావు
4) చెన్నాప్రగడ భానుమూర్తి
7. 1901లో వ్యవసాయదారులకు రుణాలు ఇవ్వడానికి వ్యవసాయ బ్యాంక్ స్థాపించాలని సూచించిన కమిటీ ఏది?
1) సర్ జేమ్స్ లయల్ కమిటీ
2) సర్ రిచర్డ్ స్ట్రాచీ కమిటీ
3) సర్ ఆంథోనీ మాక్‌డోనాల్డ్ కమిటీ
4) సర్ జాన్ ఉడ్ కమిటీ
8. రేడియో అన్నయ్య అని ఎవరిని పిలిచేవారు?
1) మాదాల వీరభద్రరావు
2) చిలుకూరి వీరభద్రరావు
3) న్యాయపతి రాఘవరావు
4) వెన్నెలకంటి రాఘవయ్య
9. భారత జాతీయ సైన్స్ కాంగ్రెస్‌ను కలకత్తాలో ఏ సంవత్సరంలో ఏర్పాటు చేశారు?
1) 1908 2) 1910
3) 1912 4) 1914
10. స్వదేశీ సంస్థానాల రాజులకు వ్యక్తులను దత్తత తీసుకునే హక్కును బ్రిటిషర్లు ఏ సంవత్సరంలో కల్పించారు?
1) 1858 2) 1859
3) 1860 4) 1861
11. అఖిల భారత అభ్యుదయ రచయితల సంఘం తొలి సమావేశం (1943) తాపీ ధర్మారావు అధ్యక్షతన ఎక్కడ నిర్వహించారు?
1) తెనాలి 2) నూజివీడు
3) ప్రొద్దుటూరు 4) నంద్యాల
12. 1929లో నవజీవన్ ట్రస్ట్‌ను గాంధీజీ ఏ ప్రాంతంలో ఏర్పాటు చేశారు?
1) అహ్మదాబాద్ 2) చంపారన్
3) ఎరవాడ 4) పోర్‌బందర్
13. రజనీగంధ కవితా సంకలనం రాసినవారెవరు?
1) కాత్యాయనీ విద్మహే 2) వోల్గా
3) రాచపాళెం చంద్రశేఖరరెడ్డి
4) పాపినేని శివశంకర్
14. బ్రిటిషర్లకు వ్యతిరేకంగా ఖిల్లులు ఎవరి నాయకత్వంలో తిరుగుబాటు చేశారు?
1) సామ్ బిసాయ్ 2) సేవారాం
3) చిత్తూర్‌సింగ్ 4) కన్హు
15. 1935లో భారత చరిత్ర కాంగ్రెస్ తొలి సమావేశం ఎక్కడ నిర్వహించారు?
1) పుణె 2) నాగ్‌పూర్
3) కటక్ 4) వారణాసి
16. 1921 ఫిబ్రవరి 8న సంస్థానాధీశుల మండలిని ఢిల్లీలో ప్రారంభించిందెవరు?
1) ఐదో జార్జి 2) ఆరో జార్జి
3) డ్యూక్ ఆఫ్ కానాట్
4) ప్రిన్స్ ఆఫ్ వేల్స్
17. ఖైదీల సౌకర్యాల కోసం 64 రోజులు దీక్ష చేసిన జతిన్‌దాస్ ఏ తేదీన మరణించారు?
1) 1928 మార్చి 23
2) 1928 ఏప్రిల్ 16
3) 1929 సెప్టెంబర్ 13
4) 1929 డిసెంబర్ 13
18. సర్వోదయ ఉద్యమం నాయకుడెవరు?
1) మినూమసానీ
2) జయప్రకాశ్ నారాయణ్
3) అచ్యుత్ పట్వర్ధన్
4) ఎంఎన్ రాయ్
19. 1932లో ఆంధ్రలో బీఏ ఉత్తీర్ణులైన తొలి మహిళ ఎవరు?
1) పొణకా కనకమ్మ
2) ఆచంట రుక్మిణి లక్ష్మీపతి
3) డొక్క సీతమ్మ
4) న్యాయపతి కామేశ్వరి
20. కిందివాటిలో సరైన జత ఏది?
1) రాజేంద్ర సింహజీ - ఆపరేషన్ పోలో
2) బట్లర్ కమిటీ - 1927
3) సూర్యసేన్ - మాస్టర్ దా
4) పైవన్నీ సరైనవే
21. అమృత్‌సర్‌లోని స్వర్ణ దేవాలయ నిర్మాణం ఏ సంవత్సరంలో పూర్తయింది?
1) 1601 2) 1602
3) 1604 4) 1606
22. నిజాం రాజ్యం (హైదరాబాద్)లోకి ఆయుధాలను చేరేసిన సిడ్నీ కాటన్ ఏ దేశస్తుడు?
1) జర్మనీ 2) ఆస్ట్రేలియా
3) ఇటలీ 4) పోర్చుగల్
23. రంగేలీరాజా అని ఏ మొగల్ రాజును పిలిచేవారు?
1) రెండో అక్బర్ 2) షా ఆలం
3) మహ్మద్ షా
4) రెండో బహదూర్‌షా
24. కార్మిక సంఘాలతో వామపక్షాన్ని రూపొందించడానికి భారత్ వచ్చిన బ్రిటిషర్ ఎవరు?
1) జార్జి రస్సెల్ 2) జార్జి ఎలిజన్
3) సర్ స్టాఫర్డ్ క్రిప్స్
4) ఎ.వి. అలెగ్జాండర్
25. ప్లాసీ యుద్ధం (1757) సమయంలో బెంగాల్ గవర్నర్ ఎవరు?



కాంపిటీటివ్ ఎగ్జామ్స్

హిస్టరీ

1) రాబర్ట్ క్లైవ్ 2) కార్టియర్
3) డ్రేక్ 4) వారన్ హేస్టింగ్స్
26. గాంధీజీ.. సబర్మతి ఆశ్రమం నుంచి ఎన్ని రోజులు యాత్ర నిర్వహించి, దండిలో ఉప్పు చట్టాలను ఉల్లంఘించారు?
1) 21 2) 23 3) 24 4) 26
27. ఏఐసీసీకి ఎన్నికైన తొలి తెలుగు మహిళ ఎవరు?
1) పొణకా కనకమ్మ
2) భారతీదేవి రంగా
3) దువ్వూరి సుబ్బమ్మ
4) దుర్గాబాయి దేశ్‌ముఖ్
28. కిందివాటిలో సరైన జత ఏది?
1) లాండ్ హోల్డర్స్ సొసైటీ - కలకత్తా
2) రామకృష్ణ మిషన్ - బేలూరు
3) గేట్‌వే ఆఫ్ ఇండియా - బొంబాయి
4) పైవన్నీ సరైనవే
29. లీడర్ పత్రిక స్థాపకుడెవరు?
1) డబ్ల్యూసీ బెనర్జీ
2) మదన్‌మోహన్ మాలవ్య
3) విఠల్‌బాయ్ పటేల్
4) మహ్మద్ ఇక్బాల్
30. నిషాన్- ఎ-పాకిస్తాన్ బిరుదు పొందిన ఏకైక భారతీయుడెవరు?
1) మహాత్మాగాంధీ 2) జె.బి.కృపలానీ
3) చరణ్‌సింగ్ 4) మొరార్జీ దేశాయ్
31. రెగ్యులేటింగ్ చట్టం - 1773 ప్రకారం భారత్‌లో ఈస్టిండియా కంపెనీ వ్యాపారం ఎన్ని ఏళ్లకు పరిమితం చేశారు?
1) 15 2) 20 3) 25 4) 30
32. కిందివాటిలో చివరగా జరిగిన చారిత్రక సంఘటన ఏది?
1) మీర్ ఉస్మాన్ అలీఖాన్ లొంగుబాటు
2) గోవా విముక్తికి ఆపరేషన్ విజయ్ నిర్వహణ
3) అల్లూరి సీతారామరాజు మరణం
4) క్రిప్స్ రాయబారం
33. సర్వెంట్స్ ఆఫ్ ద పీపుల్ సొసైటీ స్థాపకుడెవరు?
1) లాలాలజపతిరాయ్
2) సురేంద్రనాథ్ బెనర్జీ
3) జార్జియాల్ 4) గోపాలకృష్ణ గోఖలే
34. రవీంద్రనాథ్ ఠాగూర్ గీతాంజలి గ్రంథాన్ని బెంగాలీ భాషలో ఏ సంవత్సరంలో ముద్రించారు?
1) 1910 2) 1911
3) 1912 4) 1913
35. మహాత్మాగాంధీ తన ఐదో కుమారుడిగా ఎవరిని ప్రకటించారు?
1) ఖాన్ అబ్దుల్ గఫార్‌ఖాన్
2) జి.డి.బిర్లా 3) పొట్టి శ్రీరాములు
4) జమ్నాలాల్ బజాజ్
36. హిందూ, ముస్లిం వాస్తు శైలిలో నిర్మించిన నిర్మాణం ఏది?
1) విఠలాలయం 2) పద్మమహల్
3) ముత్యాలశాల 4) బులంద దర్వాజా
37. 1914లో కలకత్తాలో నిర్వహించిన తొలి భారతీయ సైన్స్ కాంగ్రెస్ సమావేశానికి అధ్యక్షుడెవరు?
1) శాంతిస్వరూప్ భట్నాగర్
2) జమ్నాలాల్ బజాజ్
3) ప్రఫుల్ల చంద్రరాయ్
4) అశుతోష్ ముఖర్జీ
38. షాజహాన్ పాలనా కాలంలో భారత్‌ను సందర్శించిన ఇటలీ యాత్రికుడెవరు?
1) నికోలాయ్ మనుక్సీ
2) ట్రావెర్నియర్ 3) బెర్నియర్
4) నికోలోకోంటి
39. లోక్‌నాయక్ జయప్రకాశ్ నారాయణ్ జయంతిని అక్టోబర్ 11ను ఏ పేరుతో నిర్వహిస్తారు?
1) కుష్టువ్యాధి నిర్మూలన దినోత్సవం
2) జాతీయ సమైక్యత దినోత్సవం
3) ప్రజాస్వామ్య పరిరక్షణ దినం
4) కిసాన్ దినోత్సవం
40. బిపిన్ చంద్రపాల్ రాజకీయ గురువు ఎవరు?
1) బాలగంగాధర్ తిలక్
2) మహాదేవ గోవింద రనడే
3) డబ్ల్యూసీ బెనర్జీ
4) సురేంద్రనాథ్ బెనర్జీ
41. భరత ఖండంబు చక్కని పాడియావు.. అనే దేశభక్తి గేయాన్ని రాసిందెవరు?
1) కాశీనాథుని నాగేశ్వరరావు
2) చిలకమర్తి లక్ష్మీనరసింహం
3) రాయప్రోలు సుబ్బారావు
4) గురజాడ అప్పారావు
42. భారతదేశంలో మొదటి మహిళా న్యాయవాది ఎవరు?
1) లీలా శాంసన్ 2) టి.మీనాకుమారి
3) దుర్గాబాయి దేశ్‌ముఖ్
4) కార్నేలియా సొరాబ్జీ
43. నేతాజీ బోస్.. విమాన దుర్ఘటనలో తైపీ ప్రాంతంలో ఏ తేదీన అదృశ్యమయ్యారు?
1) 1946 ఆగస్టు 18
2) 1945 అక్టోబర్ 18
3) 1945 ఆగస్టు 18
4) 1946 నవంబర్ 16
44. తొలి తెలుగు పత్రిక సత్యదూత ఎక్కడ ప్రచురించారు?
1) మద్రాస్ 2) బెంగళూరు
3) బళ్లారి 4) కోయంబత్తూరు
45. హైదరాబాద్ రాజ్యంలో కామ్రేడ్స్ అసోసియేషన్‌ను ఏ సంవత్సరంలో ఏర్పాటు చేశారు?
1) 1939 2) 1941
3) 1943 4) 1944
46. దేశ తొలి రాష్ట్రపతి డాక్టర్ బాబూ రాజేంద్రప్రసాద్ జయంతిని డిసెంబర్ 3న ఏ దినోత్సవంగా నిర్వహించాలని నిర్ణయించారు?
1) యోగా దినోత్సవం
2) అమరవీరుల సంస్మరణ దినోత్సవం
3) కార్మిక దినోత్సవం
4) వ్యవసాయ విద్యా దినోత్సవం
49. సైనికత్వం, సామ్రాజ్యవాదం.. పెట్టుబడిదారీ వ్యవస్థకు జన్మించిన కవల పిల్లలు అని అన్నదెవరు?
1) బిపిన్ చంద్రపాల్
2) బాలగంగాధర్ తిలక్
3) లాలాలజపతిరాయ్
4) అరవింద ఘోష్
50. హైదరాబాద్ కంటింజెంట్ సైన్యాన్ని ఏర్పాటు చేసినవారెవరు?
1) విలియం పామర్ 2) హెన్నీ రస్సెల్
3) హెచ్‌సీ బ్రిగ్స్ 4) కల్నల్ డేవిడ్‌సన్
51. త్యాగశీలి దొడ్డి కొమరయ్య ఏ తేదీన మరణించారు?
1) 1946 జూలై 4
2) 1946 ఆగస్టు 14
3) 1946 సెప్టెంబర్ 16
4) 1946 అక్టోబర్ 4
50. బ్రిటిషర్ల కాలంలో మద్రాస్‌లో కరణంను ఏమని పిలిచేవారు?
1) బనియా 2) తలవరి
3) దుబాసీ 4) కనకపిళ్లై
51. తెలంగాణ సాయుధ పోరాటం - దాని పాఠాలు రాసిందెవరు?
1) రావి నారాయణరెడ్డి
2) చండ్ర రాజేశ్వరరావు
3) పుచ్చలపల్లి సుందరయ్య
4) తరిమెల నాగిరెడ్డి
52. జనగణమన జాతీయగీతాన్ని ఏ జాతీయ కాంగ్రెస్ సమావేశంలో తొలిసారి ఆలపించారు?
1) 1911 కలకత్తా 2) 1916 లక్నో
3) 1917- కలకత్తా 4) 1920 నాగ్‌పూర్
53. తెలంగాణ కాలాపానీ అని పిలిచే జైలు ఏది?
1) వరంగల్ జైలు
2) మామునూర్ జైలు
3) నిజామాబాద్ జైలు
4) చంచల్‌గూడ జైలు
54. హైదరాబాద్‌లో విక్టోరియా మెమోరియల్ అనాథాశ్రమాన్ని ఎవరు స్థాపించారు?
1) మీర్ మహబూబ్ అలీఖాన్
2) సికిందర్ జా
3) మీర్ ఉస్మాన్ అలీఖాన్
4) అఫ్జల్ ఉద్దౌలా
55. ప్రాచీన కట్టడాల సంరక్షణ చట్టాన్ని కర్జన్ కాలంలో ఏ సంవత్సరంలో చేశారు?
1) 1901 2) 1902
3) 1903 4) 1904

సమాధానాలు

1) 2; 2) 3; 3) 4; 4)2; 5)1; 6) 2; 7) 3; 8) 3; 9) 4; 10) 3; 11) 1; 12)1; 13) 4; 14) 2; 15) 1; 16) 3; 17) 3; 18) 2; 19) 4; 20)4; 21) 3; 22) 2; 23) 3; 24) 2; 25) 3; 26) 4; 27) 1; 28) 4; 29)2 ; 30) 4; 31) 2; 32) 2; 33) 1; 34) 1; 35) 4; 36) 2; 37) 4; 38) 1; 39) 3; 40)4; 41) 2; 42) 4; 43) 3; 44) 1; 45)1; 46) 4; 47) 3; 48) 2; 49)1; 50) 4; 51) 3; 52) 1; 53) 2; 54)1; 55)4.

The synonym of unstinted is

MODEL QUESTIONS

Directions (Q.No. 1 - 5): Read each sentence to find out whether there is any grammatical mistake/ error in it. The error, if any, will be in one part of the sentence, mark the number of that part with error as your answer. If there is 'No error', mark (5) as your answer.

1. The World Book Fair (1)/ to be held from January 6 to 14 (2)/ here is having (3)/ a dominant green theme. (4)/ No error (5)

2. Public Works Department officials (1)/ stepped up the discharge from the dam (2)/ to recharge groundwater table, (3)/ improve water supply and meet irrigation need. (4)/ No error (5)

3. A three-judge Bench of Supreme Court on Friday dismissed a petition (1)/ for "one nation, one education board" (2)/ to end disparity in knowledge dissemination (3)/ during the formative years of a child. (4)/ No error (5)

4. While the government is moving ahead(1)/ to implementing mandatory hallmarking of gold, (2)/ which is likely to impart transparency to the jewellery sector, (3)/ several in the trade are resisting its execution.(4)/ No error (5)

5. Drinking water pipes made of stainless steel for transporting water (1)/ are not only after filtration good for health (2)/ but also stop leakage of potable water, (3)/ a precious commodity today. (4)/ No error (5)

Directions (Q.No. 6-10): Rearrange the following six sentences (A), (B), (C), (D), (E) and (F) in a proper sequence to form a meaningful paragraph and then answer the questions given below.

A) People who believe in good luck are more optimistic, more satisfied with their lives, and have better moods.

B) Some encourage the belief in luck as a false idea, but which may produce positive thinking, and alter one's responses for the better.

C) In personality psychology, people reliably differ from each other depending on four key aspects: beliefs in luck, rejection of luck, being lucky, and being unlucky.

D) If "good" and "bad" events occur at random to everyone, believers in good luck will experience a net gain in their fortunes, and vice versa for believers in bad luck. Thus, a belief in good luck may actually be an adaptive meme.

E) According to this theory, one who ascribes their travails to "bad luck" will be found upon close examination to be living risky lifestyles.

F) Others feel a belief in luck has more to do with a locus of control for events in one's life, and the subsequent escape from personal responsibility.

6. What is the SECOND sentence after rearrangement?
1) A 2) B 3) C 4) D 5) F

7. What is the THIRD sentence after rearrangement?
1) A 2) B 3) C 4) D 5) E

8. What is the FOURTH sentence after rearrangement?
1) A 2) B 3) C 4) E 5) F

9. What is the FIFTH sentence after rearrangement?
1) A 2) B 3) C 4) D 5) F

10. What is the LAST sentence after rearrangement?
1) A 2) B 3) C 4) D 5) F

Directions (Q.No. 11-15): Each question below has a blank/ two blanks, each blank indicating that something has been omitted. Choose the word/set of words from the five options for each blank that best fits the meaning of the sentence as a whole.

11. Their bantering talk seemed ____, but in fact it masked an underlying ____.
1) hostile, antipathy
2) amicable, antagonism
3) jovial, assumptions
4) exasperating, frustrations
5) friendly, geniality

12. Iodine deficiency is ____ in these remote mountain regions; however, it is no longer ____ in the lowlands where iodized salt is available.
1) recorded, unusual
2) rare, sporadic
3) eradicated, common
4) endemic, prevalent
5) diagnosed, controlled

13. A sudden combustion broke ___ at the repository and forced the labourers to ____ the premises.
1) down, empty 2) out, evacuate
3) up, send 4) into, remove
5) even, vacate

14. The mission of cleaning up the Ganga will remain____ without first cleaning the Yamuna - the biggest ____of pollutants into the Ganga.
1) intact, provider
2) integral, supplier
3) vital, dealer
4) incomplete, contributor
5) prominent, trader

15. The Dutch environment is ___ for start-ups and the country ___ companies from all over the world.
1) conducive, attracts
2) favourable, resists
3) hopeful, denounces
4) hostile, draws
5) intimidating, magnetizes



కాంపిటీటివ్ ఎగ్జామ్స్
జనరల్ ఇంగ్లీష్

Directions (Q.No. 16-20) Read the following passage carefully and answer the questions given below it. Certain words have been printed in bold to help you locate them while answering some of the questions.

The idea of holding the World Telugu Conference was first mooted during Sri P. V. Narasimha Rao's chief ministership. But the efforts could not succeed because of two movements. Afterwards Sri Jalagam Vengal Rao's ministry came into power. The government decided to hold the All India Telugu cultural conference to achieve the desired cultural unity. The All India Telugu cultural conference was held for a period of one week after the Ugadi Festival in 1974. Taking into account the enthusiasm that was manifest during the conference, it was decided to hold the First World Telugu Conference during the Ugadi Festival of 1975. Immediately the reception committee and various sub-committees were constituted and the work had been started in right earnest in the month of July 1974. Officials and non-officials, the ruling party and the opposition parties extended their **unstinted** cooperation in organizing the conference. The office of the reception committee started functioning under the guidance of the General Secretary in the Ravindra Bharathi auditorium in July 1974 itself. The Reception Committee was registered under Societies Registration Act. It was also decided to hold programmes like the following: processions, seminars, symposia, felicitations, cultural programmes, book publication, special postal stamp release, Telugus through the ages exhibition. Various sub-committees were asked to look after the planning and execution of these programmes. The expenditure was expected to be Rs. 30 lakhs. The state government released a special grant of Rs. 10 lakhs. It was decided to collect the rest of the money through advertisements, donations and cultural programmes by cine artistes. The government constituted the reception committees, the executive committee, 25 sub-committees and one coordination committee. To get the cooperation of Telugus in other states regional committees were also constituted. These regional committees were of great help in selecting the delegates to the conference, in organizing cultural programmes in those areas and in publishing souvenirs. The year 1975 was declared as the "Telugu Cultural Year" by the state government. Cultural festivals were conducted colourfully and enthusiastically at different places with the assistance of the Academies in the state to **arouse** enthusiasm among the people towards the ensuing First World Telugu Conference. The State Government had issued orders to sing the song "Ma Telugu Talliki Malle Poodanda" composed by Sri Sankarambadi Sundaracharlyulu, compulsorily, after "Vande Mataram" at all the public meetings from November 1. The publicity wing of the conference had published a number of articles for introducing the aims of the conference and the efforts being made for the success of the event. In this connection eight issues of "Telugu Vani", a renowned publication, were released once in ten days. Special supplements were brought out by many journals during the conference.

16. Which of the statements is true as per the passage?
a) The government decided to hold the All India Telugu cultural conference in order to reduce the differences.
b) The All India Telugu cultural conference was held for a period of one week preceding the Telugu New Year.
1) Only a 2) Only b
3) Both a & b 4) Neither a nor b
5) Either a or b

17. Identify the wrong statement.
1) The First World Telugu Conference was held after the Ugadi Festival in 1974.
2) Regional committees were of great help in selecting the delegates to the conference.
3) There was great cooperation between the ruling party and the opposition parties in organizing the conference.
4) The government set up several committees to organize the event.
5) Sub-committees were assigned the task of planning and execution of programmes.

18. Which of the statements is true as per the passage?
a) The state government had issued orders to sing Vande Mataram at all the public meetings from November 1, composed by Sri Sankarambadi Sundaracharlyulu.
b) Singing of 'Ma Telugu Talliki Malle Poodanda' at all the public meetings from November 1 was made obligatory.
1) Only a 2) Only b
3) Both a & b 4) Neither a nor b
5) Either a or b

19. The synonym of unstinted is:
1) Uncommitted
2) Apathetic 3) Casual
4) Generous 5) Lethargic

20. The antonym of arouse is:
1) Dampen 2) Awaken
3) Stimulate 4) Produce
5) Stir

Directions: (Q.No.21-23) Which of the phrases (1), (2), (3), and (4) given below each sentence should replace the phrase underlined in the sentence to make it grammatically correct? If there is no error mark (5) No correction required as your answer.

21. This act was a signal to his victim's friends that he was someone to be reckon with.
1) reckoned with 2) reckon at
3) reckon for 4) reckoned too
5) No correction required

22. The language of Darwin was intelligible to experts and non-expert like.
1) to expert and non-experts likewise
2) to experts and non-experts like
3) to experts and non-experts alike
4) for expert and non-experts likely
5) No correction required

23. German leaders denounced the attacks and pleaded for tolerance.
1) denouncing the attacks and pleaded for tolerance
2) denounced the attacks and pleading by tolerance
3) denounced the attacks and pleads for tolerance
4) denounces the attacks and pleaded to tolerance
5) No correction required

KEY

1) 3	2) 4	3) 1	4) 2	5) 2
6) 5	7) 5	8) 3	9) 1	10) 4
11) 2	12) 5	13) 2	14) 4	15) 1
16) 4	17) 1	18) 2	19) 4	20) 1
21) 1	22) 3	23) 5		

నేతల ఇంట న్యూయర్ సందడి

అంతటా ఆనంద హేల

కోటి ఆశలతో అభివృద్ధికి స్వాగతం



(మనం ప్రతినిధి, శ్రీకాకుళం) నూతన సంవత్సర వేడుకలు అంతటా ఆనంద హేలను నింపాయి. తొలిరోజు రాజకీయ నేతల ఇళ్లని అధికారులు, ప్రజలు, కార్యకర్తలు, అభిమానులతో సందడిసందడిగా మారింది. తమ అభిమాన నేతను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు అందించేందుకు పోటీ పడ్డారు. పూల బొకెలతో తమ అభిమానాన్ని చాటుకున్నారు. రాష్ట్ర మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు, శ్రీకాకుళం పార్లమెంట్ సభ్యులు కింజరాపు రామ్మోహన్నాయుడులు తమ స్వగ్రామం నిమ్మాడలో నూతన సంవత్సర వేడుకలను నిర్వహించుకున్నారు. ఉదయం నుంచి వీరికి శుభాకాంక్షలు అందించేందుకు పార్టీలకు, రాజకీయాలకు అతీతంగా అన్ని గ్రామాలనుంచి అధిక సంఖ్యలో అభిమానులు, నాయకులు, కార్యకర్తలు, అధికారులు పలువురు యువకులు నూతన సంవత్సర శుభాకాంక్షలు అం దించారు. ఎమ్మెల్యే గుండ లక్ష్మీదేవి దంపతులు స్థానిక అరసవల్లిలో నూతన సంవత్సర వేడుకలు ప్రజలు, అభిమానులు, కార్యకర్తలు, నాయకులు మధ్య జరుపుకున్నారు. గుండ లక్ష్మీదేవి దంపతులు నూతన సంవత్సరవ వేడుకల్లో భాగంగా నగర టీడీపీ నాయకులు ఆధ్వర్యంలో జరుపుకొని న్యూయర్ కేక్‌ను కట్ చేసి వేడుకలను ప్రారంభించారు. జిల్లా కలెక్టర్ కె. ధనంజయరెడ్డి జేసి కెవి.ఎన్.చక్రదరబాబు, ఎస్పి త్రివిక్రమ వర్మతోపాటు పలు ప్రభుత్వ శాఖల అధికారులు మంత్రి అచ్చెన్నాయుడును ఎంపీ కింజరాపు రామ్మోహన్నాయుడును కలిసి అభినందన తెలిపినవారిలో ఉన్నారు. అలాగే టీడీపీకి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు సర్పంచ్‌లు, జడ్పీటీసీలు , ఎంపీటీసీలు శాసన సభ్యులు మండల పరిషత్ అధ్యక్షులు మంత్రిని కలిసి నూతన సంవత్సరలు కలిసి అందించారు. కోటి ఆశలతో జిల్లా సమగ్రాభివృద్ధికి తనవంతు కృషిచేస్తానని జిల్లాను అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలిపేందుకు చర్యలుచేపడతానని ఈ సందర్భంగా నూతన సంవత్సర వేడుకలకు హాజరై అశేష జనవాహినికి మంత్రి అచ్చెన్నాయుడు, ఎంపీ రామ్మోహన్నాయుడు, ఎమ్మెల్యే గుండ లక్ష్మీదేవి భరోసా కల్పించారు. జిల్లా కేంద్రంలో శాసన సభ్యురాలు గుండ లక్ష్మీదేవి నివాసంలో నిర్వహించిన నూతన సంవత్సర వేడుకల్లో నగర పార్టీ అధ్యక్షులు మాదారపు వెంకటేష్, చిట్టి నాగభూషణం, కోరాడ హరగోపాల్, గొర్లె రమణ, కొవ్వాడ సుశీల, కరగాన రాము, తదితరులు పాల్గొని ఎమ్మెల్యే దంనపతులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు అందజేసారు.

విశాఖ ఉక్కుకు ఉజ్వల భవిష్యత్ : సి.ఎం.డి మధుసూదన్





ఉక్కునగరం, మనం న్యూస్: విశాఖ ఉక్కు కర్మాగారానికి ఉజ్వల భవిష్యత్ ఉందని, ఉత్పత్తి లక్ష్యాలను అధిగమించడానికి క షి చేస్తున్నామని స్టీల్ ప్లాంట్ సి.ఎం.డి పి.మధుసూదన్ స్పష్టం చేసారు. ఉక్కునగరంలో ఉక్కు సీనియర్ అధికారుల సమావేశం సోమవారం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో మధుసూదన్ మాట్లాడుతూ 2017 ఏప్రిల్ నుండి డిసెంబర్ వరకు ఉక్కు ఉత్పత్తిలో ఆర్.ఐ.ఎన్.ఎల్ గణనీయమైన ప్రగతి సాధించిందని అన్నారు. హాట్ మెటల్ 3.65 మిలియన్ టన్నులు తో 13 శాతం వద్ధి, లిక్విడ్ స్టీల్ 3.54 మిలియన్ టన్నులు తో 15 శాతం వద్ధి, సేలబుల్ స్టీల్ 3.19 మిలియన్ టన్నులతో 15 శాతం వద్ధి సాధించగా, రూ. 11,405 కోట్ల టర్నోవర్‌తో 30 శాతం వద్ధితో పాటు లేబర్ ప్రొడక్టివిటీ 16 శాతం వద్ధి సాధించడం జరిగింద న్నారు. విశాఖ ఉక్కు కర్మాగారం విస్తరణ విభాగాలు, ఆధునీక రణ పనులు పూర్తి చేసుకొని 7.3 మిలియన్ టన్నుల సామర్థ్యానికి చేరుకుంటుందన్నారు. మార్కె టింగ్ విభాగం 2017 నవంబర్, డిసెంబర్ లలో 1 మిలియన్ టన్న సామర్థ్యానికి రూ.2000 కోట్లు టర్నో వర్ సాదించడం జరిగిందన్నారు. నూతన సంవత్స రంలో విశాఖ ఉక్కు కర్మాగారం ప్రగతి, ఉత్పత్తిలో మున్ముందుకు సాగుతుందని ఆశా భావం వ్యక్తం చేసారు. ఉక్కు డైరెక్టర్లు పి.సి. మహా పాత్రో, పి.రాయ్ చౌదరి, కె.సి.దాస్, వి.వి. వేణుగోపాల్ రావు, పి.కె. రథ్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు, జనరల్ మేనేజర్లు, ఉక్కు విభాగాల విభాగాధిపతులు, నాయకులు, ''సీ'', విప్స్, ఎస్.సీ, ఎస్.టి ప్రతినిధులు పాల్గొన్నారు.

అదే ఆదరణ అభిమానం



(మనం ప్రతినిది శ్రీకాకుళం) మాజీ మంత్రి వైఎస్సార్‌సీపీ ప్రాంతీయ సమన్వయ కర్త ధర్మాన ప్రసాదరావుకు అదే ఆదరణ , జననీరాజనం అభిమానం నూతన సంవత్సర వేడుకల్లో స్పష్టంగా కనిపించింది. తమ అభిమాన నేతను కలిసి శుభాకాంక్షలు అందజేసేందుకు శ్రీకాకుళం నియోజకవర్గంనుంచే కాకుండా అన్ని నియోజకవర్గాలనుంచి అభిమానులు కార్యకర్తలు , నాయకులు స్థానిక ప్రజలు ప్రధానంగా వంశదార నదీ పరివాహక ప్రాంతాలకు చెందిన రైతాంగం పెద్దఎత్తున హాజరై నూతన సంవత్సర శుభాకాంక్షలు అందజేసారు. కోలాహలంగా ఉదయం నుంచి సాయంత్రం వరకు పెద్దపాడులో మాజీ మంత్రి ధర్మాన క్యాంపు కార్యాలయం సందడిసందడిగా మారింది. గత ఏడాది రైతు దీక్షతో నూతన సంవత్సర వేడుకులకు దూరంగా ఉన్న ధర్మాన ఈ నూతన సంవత్సరంలో అభిమానుల కోరిక మేరకు వేడుకల్లో పాల్గొని హాజరైన ఆశేష జనవాహినికి శుభాకాంక్షలు అందజేసారు. మీ ఆశీస్సులే తనకు శ్రీరామ రక్ష అని ఈ సందర్భంగా ధర్మాన అభిమానులను అప్యాయంగా పలకరించారు. ఉదయం నుంచి జనం బారులు తీరి ధర్మానను కలుసుకున్నారు. అదేవిధంగా అభిమానుల సమక్షంలో ధర్మాన నూతన సంవత్సర కేక్‌ను కట్‌చేసి సతీమణి గజలక్ష్మీ కి తినిపించడంతోపాటు అభిమానులకు , నాయకులు పంచిపెట్టారు. మాజీ ఎమ్మెల్యేలు, , వైకాపాకు చెందిన రాష్ట్ర, జిల్లా నాయకులు, పరిసర గ్రామ ప్రజలు ధర్మానకు శుభాకాంక్షలు అందజేసారు. మాజీ మున్సిపల్ ఛైర్‌పర్సన్ ఎం.వి.పద్మావతి, అంధవరపు వరం, వైసీపీ నాయకులు శిమ్మ రాజశేఖర్, కే.ఎల్.ప్రసాద్, మండవిల్లి రవి, పొన్నాడ రుషి, టి. కామేశ్వరి, మెంటాడ స్వరూప్, కోణార్కు శ్రీను, కె.ఎల్.ప్రసాద్ తదితరులు మాజీ మంత్రి ధర్మానకు నూతన సంవత్సర శుభాకాంక్షలు అందజేసారు.